# విశాలభారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 19.02.2025 | 24 క్యారెట్లు 87,447.00 | కిలో వెండి 1,07,658.00 | 34 °C | సంపుటి:3 సంచిక:120

www.vishalabharati.com


## తాగునీటితో కార్లు కడిగితే
# రూ. 5 వేల ఫైన్

- వృథా చేసినా భారీ జరిమానా
- బెంగళూరులో మొదలైన నిబంధనలు
- గత వేసవిలో నగరంలో తీవ్ర నీటి ఎద్దడి
- ఈ ఏడాది ముందే అధికారుల జాగ్రత్తలు



విశాలభారతి, నేషనల్ బ్యూరో:

గత వేసవిలో బెంగళూరు నగరం తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. దీంతో రాబోయేది వేసవికాలం కావడంతో అధికారులు అలెర్ట్ అయ్యారు. తాగునీటిని ఎవరైనా వృథా చేస్తే భారీ జరిమానా విధించనున్నట్లు వాటర్ బోర్డు తాజాగా ప్రకటించింది. తాగునీటిని కార్ వాష్, తోటపనితో సహా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగిస్తే రూ. 5 వేల వరకు జరిమానా విధించబడుతుందని నగర జల బోర్డు తెలిపింది. అంతేకాకుండా పదేపదే నిబంధనలు


..మిగతా 2 లో

> “రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచింది. ఇప్పటికీ పరిపాలనపై సీఎం, మంత్రులు పట్టు సాధించలేకపోతున్నారా..? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. పరిపాలన ఇంకా గాడిన పడలేదు. ప్రభుత్వం ఇంకా కిందా మీదా పడుతోంది. ప్రతీ విషయంలోనూ వివాదాస్పదమవుతోంది. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు సీఎం, మంత్రుల మాటలు లెక్కచేయడం లేదన్న వాదన కూడా వినిపిస్తోంది. ఏ శాఖలో ఏం జరుగుతోందన్న విషయం ఆయా మంత్రులతో సహా సీఎంకు కూడా తెలియడం లేదన్న చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి అంటే ఓ వ్యక్తి కాదు. వ్యవస్థ. మొత్తం వ్యవహారాలపై ఎప్పటికప్పుడు సమాచారం ఉండాలి. ముఖ్యమంత్రి అంటే ప్రభుత్వాన్ని ఒంటి చేత్తో నడిపించగలగాలి. తన కనుసన్నల్లో పాలన చేయగలగాలి. లేకపోతే ప్రతి ఒక్కరూ ఓ సీఎంలా వ్యవహరిస్తారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే జరుగుతోంది.

# ఏమి సేతురా లింగ.. ఏమి సేతు..!

## ఏడాది గడిచినా మారని సీఎం, మంత్రుల తీరు

- పాలనపై పట్టు సాధించేదెన్నడు..?
- ఎమ్మెల్యేలు, కింది స్థాయి నేతల్లో అసహనం
- కాంగ్రెస్‌నేతల మాటలు లెక్కచేయని లోకల్ అధికారులు
- స్థానికంగా పనులు జరగక అవస్థలు
- ఎమ్మెల్యేలు చెప్పినా అధికారుల్లో నో రెస్పాన్స్
- సర్కారుపై సొంత పార్టీలోనే విమర్శలు
- 10 మంది ఎమ్మెల్యేల భేటీ వెనుక కారణమూ ఇదే
- ఇకనైనా తీరు మారకుంటే ఇబ్బందులు తప్పవు
- స్థానికంలో తీవ్ర నష్టం తప్పదని కాంగ్రెస్ కేడర్‌లో చర్చ



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మంత్రిత్వశాఖల్లో ఏం జరుగుతుందో సీఎంకు తెలియడం లేదు. అలాగే మంత్రులు తమ నియోజకవర్గాలు తప్ప ఇతర నియోజకవర్గాల గురించి పట్టించుకున్న పాపాన పోవడం లేదు. దీంతో తాము చెప్పిన పనులు జరగక ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ఉదాహరణ ఇటీవ వల 10 మంది ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా ఓ ఫామ్ హౌస్‌లో భేటీ అయి

..మిగతా 2 లో



# నోరు జారిన మంత్రి జూపల్లి

- సీఎం కేటీఆర్‌అంటూ వ్యాఖ్యలు
- రేవంత్ రియాక్షన్ ఎలా ఉంటుందో..?
- జూపల్లి మంత్రి పదవి ఊడటం ఖాయమన్న కేటీఆర్

2 లో

# బీసీల జనాభా ఎందుకు తగ్గింది..?

- సీఎం రేవంత్ సమాధానం చెప్పాలి
- కులగణనను శాస్త్రీయంగా చేపట్టాలి
- హామీల అమలులో ప్రభుత్వం విఫలం
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం




విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రాల వారీగా కులగణనకు బీజేపీ అనుకూలమని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హైదరాబాద్‌లో ఈటల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల జనాభా ఎందుకు తగ్గిందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణనపై

..మిగతా 2 లో

## ఏటీఎం కార్డు మాదిరి..
# స్మార్ట్ రేషన్‌కార్డులు

- జిల్లాకు లక్ష చొప్పున పంపిణీకి సిద్ధం
- తొలివిడతగా ఎన్నికల కోడ్ లేని జిల్లాలకు
- మార్చి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ
- ఏర్పాట్లు చేస్తున్న పౌరసరఫరాల శాఖ
- ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీకి సన్నాహాలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల సందడి నెలకొంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను జనవరి 26వ తేదీన లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. కాగా.. రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తుల ప్రక్రియ జోరుగా కొనసాగుతుండగా.. జారీ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలంటూ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికలు జరుగుతుండగా.. ఆయా జిల్లాలు మినహాయించి మిగతా జిల్లాల్లో వీలైనంత త్వరగా

..మిగతా 2 లో



# "విజయ్స్ జేబి ఇన్ఫ్రా" ఫ్రీలాంఛ్ పేరుతో మోసం

- రేరా రిజిస్ట్రేషన్లు లేకుండానే వెంచర్ ఏర్పాటు
- అనుమతి లేకుండా పుట్టుకొచ్చిన వెంచర్లు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- రంగురంగుల బ్రోచర్లతో, ఆకట్టుకునే టీవీ ప్రకటనలతో యథేచ్ఛగా వ్యాపారం
- అమాయకులకు అంటగడుతున్న విజయ్స్ జేబీ ఇన్ఫ్రా గ్రూప్స్

3 లో

# కేసీఆర్ హీరో అయితే ఎందుకు ఓడిపోయారు..?

- ప్రజలెందుకు ఓట్లెయ్యలేదు
- కేటీఆర్ చెబితే ఉప ఎన్నికలు వస్తాయా..?
- కులగణన 100 శాతం కరెక్ట్
- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నిన్న (ఫిబ్రవరి 17న) బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. కేసీఆర్ లాంటి కారణజన్ముడి కడుపున పుట్టటం తన పూర్వజన్మసుకృతమని, అదృష్టమని

..మిగతా 2 లో

# సీఎంకు రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ అభివృద్ధి గురించి తెలియదు

## నిజాయితీ గల మోసగాడు రేవంత్

- కేసీఆర్‌ను వదులుకున్నందుకు ప్రజలు బాధపడుతున్నారు
- రైతులను నిలువునా మోసం చేశాడు
- 25 శాతం రుణమాఫీ కాలేదు
- ప్రతి ఎకరానికీ రూ.17,500 బాకీపడ్డ కాంగ్రెస్
- మళ్లీ మోసపోతే కాపాడలేం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

విశాలభారతి, ఆమనగల్లు:

స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరని, ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమన్‌గల్‌లో నిర్వహించిన రైతు మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల జీవితాలను ఆగం చేస్తుందని, ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే

..మిగతా 2 లో



## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భూభారతి

- కొత్త సమస్యలు రాకుండా విధివిధానాలు
- అమల్లోకి వచ్చాక రాష్ట్రంలో పెనుమార్పులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

3 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
19.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## కేసు వాదిస్తుండగా గుండెపోటు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
హైకోర్టులో విషాద ఘటన చోటు చేసుకుంది. కోర్టు హాలులో న్యాయవాది వేణుగోపాలరావు కుప్పకూలిన ఘటన తోటి న్యాయవాదులను కలచివేసింది. పూర్తి వివరాల్లోకి వెళితే లాయర్ వేణుగోపాలరావు 21వ కోర్టు హాలులో ఓ కేసుకు సంబంధించి వాదనలు వినిపిస్తున్నారు. ఈ సమయంలో ఒక్కసారిగా ఆయన కూప్పకూలారు. ఇది గమనించిన తోటి లాయర్లు వెంటనే వేణుగోపాలరావును అంబులెన్స్‌లో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వేణుగోపాలరావు గుండెపోటుతో మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. లాయర్ మృతికి సంతాప సూచకంగా 21వ కోర్టులో పిటిషన్ల విచారణను న్యాయమూర్తి నిలిపివేశారు. మిగతా కోర్టుల్లోనూ అత్యవసర పిటిషన్లు, పాస్ ఓవర్ పిటిషన్లను విచారించి రెగ్యులర్ పిటిషన్లను వాయిదా వేశారు.

## తాగునీటితో కార్లు కడిగితే
# రూ. 5 వేల ఫైన్

తరువాయి భాగం
ఉల్లంఘిస్తే అదనపు జరిమానాలు ఉంటాయని హెచ్చరించింది. వాటర్ బోర్డు చట్టంలోని సెక్షన్ 109 ప్రకారం నిబంధనలను ఉల్లంఘించిన వారికి రూ. 5,000 జరిమానా విధించబడుతుందని. పునరావృతం అయితే రూ. 5,000 అదనపు జరిమానాతో పాటు, ప్రతి ఉల్లంఘనకు రూ. 500 జరిమానా విధించబడుతుందని వాటర్ బోర్డు ప్రకటించింది, ఆ నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 1916ను సంప్రదించాలని ప్రజలను కోరారు. బెంగళూరులో 1.40 కోట్ల మంది జనాభా ఉన్నారని, అందరికీ తాగునీటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని BWSSB చైర్మన్ డాక్టర్ రామ్ ప్రసాద్ మనోహర్ జారీ చేసిన ఉత్తర్వులో తెలిపారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఇటీవలి వర్షపాతం లేకపోవడంతో భూగర్భజల మట్టాలు ఇప్పటికే గణనీయంగా తగ్గాయని వాటర్ బోర్డు పేర్కొంది. సోమవారం బెంగళూరులో గరిష్ట ఉష్ణోగ్రత 32 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. రాబోయే మూడు నెలల్లో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని ఐఐఎస్సీ శాస్త్రవేత్తల నివేదికలు హెచ్చరిస్తాయని బోర్డు వెల్లడించింది.

## ఏమి సేతురా లింగ..
# ఏమి సేతు..!

తరువాయి భాగం
చర్చలు జరపడమే అన్న వాదన వినిపిస్తోంది.

**ఎమ్మెల్యేలు, లోకల్ నేతల్లో అసహనం..**
సీఎం, మంత్రుల తీరుపై ఎమ్మెల్యేలు, స్థానిక కాంగ్రెస్ నేతల్లో తీవ్ర అసహనం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనికి కారణం స్థానికంగా వారికి పనులు జరగకపోవడమే అన్న వాదన వినిపిస్తోంది. సీఎం, మంత్రులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు తమ పనులు తాము చూసుకుంటుంటే.. లోకల్‌గా ఉన్న అధికారులు, పోలీసులు ఎమ్మెల్యేలు, స్థానిక నేతల మాటలు లెక్కచేయడం లేదని చర్చ జరుగుతోంది. ఆయా జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు, స్థానిక మంత్రులు ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలకు వారు ఏమాత్రం సహకరించడం లేదన్న వాదన వినిపిస్తోంది. దీంతో ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో ఎలాంటి పనులు జరగక సతమతమవుతున్నారు. మంత్రులు పట్టించుకోకపోవడంతో నియోజకవర్గంలోని అధికారులెవరూ ఎమ్మెల్యే, స్థానిక నేతల మాటలను లెక్కచేయడం లేదన్న చర్చ జరుగుతోంది. తమ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు చిన్న చిన్న పనులు చేయించేందుకు రెవెన్యూ, పోలీసు కార్యాలయాలకు వెళితే అక్కడ ఎదురుదెబ్బలు తగులుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పథకాల లబ్ధిదారుల ఎంపికలోనూ అధికారులు తమ మాటలు లెక్కచేయడం లేదని స్థానిక నేతలు వాపోతున్నారు. ఎమ్మెల్యేల వద్దకు వెళ్లినా తమ పనులు జరగకపోతే, అధికారులు మాట వినకపోతే ఇక తాము ఎవరి వద్దకు వెళ్లాలని స్థానిక కాంగ్రెస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బ తగలడం ఖాయమన్న చర్చ జరుగుతోంది.

**10 మంది ఎమ్మెల్యే భేటీ రహస్యమిదే..**
ఇటీవల హైదరాబాద్‌శివారులోని ఓ ఫామ్ హౌస్‌లో 10 మంది ఎమ్మెల్యేలు భేటీ అయి తమ నియోజకవర్గ సమస్యలపై చర్చ జరిపిన సంగతి తెలిసిందే. స్థానికంగా నియోజకవర్గంలో తమకు ఎలాంటి పనులు జరగడం లేదని, ప్రతి దానికి ప్రజల వద్ద నుంచి అధికారులు లంచాలు వసూలు చేస్తూ తమ మాట వినడం లేదని ఎమ్మెల్యేలు వాపోయారు. మరోవైపు మంత్రులు తమ సమస్యలను పట్టించుకోవడం లేదని కూడా కుండబద్దలు కొట్టారు. దీంతో తమ నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తీర్చలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రభుత్వంలో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు పట్టు లేదన్న చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఎమ్మెల్యేలు, కింది స్థాయి నేతలను పట్టించుకోవాలని, వారికి సరైన ప్రాధాన్యం కల్పించేలా సీఎం రేవంత్, మంత్రులు చర్యలు తీసుకోవాలన్న వాదన వినిపిస్తోంది. లేదంటే ముమ్ముందు మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ నేతలు చర్చించుకుంటున్నారు.

## బీసీల జనాభా
# ఎందుకు తగ్గింది..?

తరువాయి భాగం
కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు భారీగానే నిధులు ఇచ్చింది. రామగుండం ఎరువుల పరిశ్రమకు రూ.6,300 కోట్లు మంజూరు చేసింది. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తోంది. మేడిన్ ఇండియాకు ప్రాధాన్యం ఇస్తోంది. సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు రూ.వేలకోట్ల రుణాలు మంజూరు చేస్తోంది. బయ్యారంలో రాష్ట్ర ప్రభుత్వమే ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయొచ్చు కదా? ప్రజలకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే పరిశ్రమ పెట్టొచ్చు కదా? అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మేకిన్ ఇండియాకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు వేలాది కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కేంద్రం ఇంత చేస్తుంటే, బయ్యారంలో ప్రజలకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకోవచ్చు కదా అని ఈటల ప్రశ్నించారు.

# మహిళలకు క్యాన్సర్ టీకా

- తుది దశకు వ్యాక్సిన్‌పై పరిశోధనలు
- ఐదారు నెలల్లో రెడీ చేస్తాం
- కేంద్ర మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్



విశాలభారతి, నేషనల్ బ్యూరో:
మహిళల్లో వచ్చే కేన్సర్‌ను అడ్డుకునేందుకు మరో ఆరు నెలల్లో టీకా అందుబాటులోకి రానుందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ప్రతాప్‌రావ్ జాధవ్ వెల్లడించారు. మంగళవారం నాడు మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీ నగర్‌లో జరిగిన ఓ పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ టీకా పరిశోధన దాదాపుగా పూర్తయిందని.. ప్రస్తుతం ట్రయల్స్ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. 916 ఏండ్ల లోపు బాలికలు టీకా వేసుకోవడానికి అర్హులన్నారు. 'దేశంలో క్యాన్సర్ బాధితులు పెరుగుతున్నారు. సమస్య పరిష్కారానికి కేంద్రం చర్యలు చేపడుతున్నది. 30 ఏండ్ల పైబడిన మహిళలకు దవాఖానల్లో స్క్రీనింగ్ నిర్వహిస్తారు. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడానికి డే కేర్ క్యాన్సర్ కేంద్రాలను నెలకొల్పుతాం' అని ఆయన తెలిపారు. ప్రభుత్వ దవాఖానల్లో ఆయుష్ విభాగాలున్నాయని.. ప్రజలు వాటిని వైద్యం కోసం ఉపయోగించుకోవచ్చని తెలిపారు.

## ఏటీఎం కార్డు మాదిరి..
# స్మార్ట్ రేషన్‌కార్డులు



తరువాయి భాగం జారీ ప్రక్రియను మొదలు పెట్టాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా.. కొత్త రేషన్ కార్డు డిజైన్లను కూడా సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. పాత కార్డుల్లా కాకుండా.. స్మార్ట్ కార్డుల తరహాలో రేషన్ కార్డును అందించాలని ప్రభుత్వం ముందు నుంచి యోచిస్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు.. నినాదంలో అన్ని ప్రభుత్వ పథకాలకు ఉపయోగపడేలా రేషన్ కార్డును చిప్‌తో సహా.. ఏటీఎం కార్డు సైజులో అందజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కార్డుల డిజైన్‌ను రెడీ చేస్తోంది.

అయితే.. ఈ కొత్త రేషన్ కార్డుపై ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డి ఫోటో, మరోవైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటో.. మధ్యలో ప్రభుత్వ లోగో ఉండేలా డిజైన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే.. కొత్త రేషన్ కార్డును గృహిణి పేరు మీదే జారీ చేయనున్నట్టు తెలుస్తుండగా.. కార్డుపై కుటుంబ సభ్యుల ఫోటో పెట్టాలా..? గృహిణి ఫోటో ఒకటే పెట్టాలా అన్న అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు సమాచారం. కుటుంబం ఫోటో పెట్టాలా.. లేదంటే అదే స్థానంలో కుటుంబ సభ్యుల వివరాలు ప్రింట్ చేయాలా అన్నది అధికారులు ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక.. కార్డు వెనుకవైపు మాత్రం లబ్దిదారుడి అడ్రస్, రేషన్ షాప్ నెంబర్, ఇతర వివరాలు ఉండనున్నాయి. అయితే.. రేషన్ కార్డుకు ఆధార్ కార్డు మాదిరిగా క్యూఆర్ కోడ్ పెడతారా లేదా చిప్ పెడతారా..? అన్నది ఇంకా ఫైనల్ కావాల్సి ఉంది.

మరోవైపు.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికే స్మార్ట్ కార్డు తరహాలో రేషన్ కార్డులు జారీ చేయగా.. వాటి మాదిరిగానే తెలంగాణలోనూ కొత్త రేషన్ కార్డులు తీసుకురాబోతున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు.. సీఎం రేవంత్ రెడ్డి పలు డిజైన్లను పరిశీలించి.. కొన్నింటిని అధికారులకు రెకమెండ్ కూడా చేసినట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో కొత్త రేషన్ కార్డుల ప్రింటింగ్ కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసి.. త్వరలోనే లబ్దిదారుల చేతికి కొత్త రేషన్ కార్డులు అందించనున్నట్టు సమాచారం. అయితే.. ఇప్పటికే సర్కార్.. క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి అర్హులైన జాబితాలను సిద్ధం చేసి ప్రకటించగా.. చాలా మంది తమ పేర్లు రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే.. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని.. అర్హులైన వారందరికీ రేషన్ కార్డు జారీ చేస్తామని.. ఇందుకోసం ఎప్పుడైనా దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో.. ప్రజలంతా మీసేవా కేంద్రాలకు క్యూ కడుతున్నారు. అలాగే ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీకి పౌరసరఫరాల శాఖ కసరత్తు చేస్తోంది.

## కేసీఆర్ హీరో అయితే
## ఎందుకు ఓడిపోయారు..?



తరువాయి భాగం
చెప్పుకొచ్చారు. కేసీఆర్ తనకు ఒక్కడికే హీరో కాదని.. తెలంగాణ జాతి మొత్తానికి.. తెలంగాణలోని 4 కోట్ల ప్రజలకు హీరో అంటూ తెలిపారు. అయితే.. ఈ వ్యాఖ్యలపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. స్పందించారు. మంగళవారం (ఫిబ్రవరి 18న) రోజున మీడియాతో చిట్ చాట్ చేశారు.

మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ హీరో అయితే ప్రజలెందుకు ఓట్లెయ్యలేదని.. బీఆర్ఎస్‌ను ఎందుకు చిత్తుచిత్తుగా ఓడించారని గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు. అధికారం లేదనే బాధతోనే కేటీఆర్ మాట్లాడుతున్నారని సెటైర్లు వేశారు. మాజీ సీఎం కేసీఆర్ త్యాగాలు చేసింది నిజమే.. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించింది నిజమేనని..4 కోట్ల ప్రజల హీరో అయితే మరి ఆ ప్రజలు ఆయనకు ఓట్లు ఎందుకు వేయలేదని గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో ఉపఎన్నికల గురించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కూడా స్పందించిన గుత్తా.. కేటీఆర్ కోరుకున్నంత మాత్ర ఎన్నికలు రావని చురకలంటించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పడిపోతుందంటే.. అధికారం కోల్పోయిన బాధలో మాట్లాడుతున్నారని ప్రజలు అనుకుంటారని గుత్తా సుఖేందర్ రెడ్డి తనదైన శైలిలో కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు.మరోవైపు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులగణన వందశాతం సరిగ్గా చేసిందని గుత్తా సుఖేందర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అసలు బీసీల జనాభాపై లెక్క ఎక్కడ ఉందని.. దేశంలోనే ఇదే మొదటిసారి కదా బీసీ కులగణన తెలంగాణలో జరిగిందని చెప్పుకొచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే అఫీషియల్ రికార్డు లేదని.. అసెంబ్లీలో పెడితే రికార్డులో ఉండేదన్నారు. ప్రజలతో మమేకమైనవాడే నాయకుడు అవుతాడన్నారు. అలాంటి నాయకుడికి కులం, మతంతో సంబంధం ఉండదన్నారు. బీజేపీ బీసీ కులగణనకు వ్యతిరేకమని అందరికి తెలిసిందేనని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. మరోవైపు.. ఉచితాలపై ఒక కఠినమైన చట్టం రావాల్సిందేనని గుత్తా సుఖేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర బడ్జెట్‌ను బట్టే పథకాలు ఉండాలన్నారు. ప్రస్తుతం ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన పర్వాలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నోరు జారిన మంత్రి జూపల్లి

- సీఎం కేటీఆర్‌అంటూ వ్యాఖ్యలు
- రేవంత్ రియాక్షన్ ఎలా ఉంటుందో..?
- జూపల్లి మంత్రి పదవి ఊడటం ఖాయమన్న కేటీఆర్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:
మంత్రి జుపల్లి కృష్ణారావు చేసిన వ్యాఖలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్ వేశారు. ఓ మీడియా సమావేశంలో జూపల్లి మాట్లాడుతూ సీఎం కేటీఆర్ అని పొరపాటున వ్యాఖ్యానించారు. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ త్వరలోనే మంత్రి జూపల్లిని క్యాబినెట్ నుంచి తొలగిస్తారని సెటైరికల్ పోస్టు చేశారు. తనను ముఖ్యమంత్రి అనడంపై కేటీఆర్ స్పందిస్తూ.. నా మాటలు గుర్తు పెట్టుకోండి జూపల్లి గారూ.. మీరు చేసిన ఈ తప్పుకు త్వరలోనే మిమ్మల్ని మంత్రి పదవి నుంచి తొలగించడం ఖాయం అంటూ తన సోషల్ మీడియా ఖాతా అయిన ఎక్స్ వేదికగా సదరు వీడియోను షేర్ చేస్తూ పోస్ట్ పెట్టారు. అనుకోకుండా వచ్చిన ఆ మాటలపై కాంగ్రెస్ అధిష్టానం నిజంగానే సీరియస్ గా తీసుకుంటుందా.. లేక చూసి చూడనట్టు వదిలేస్తుందా అనేది చూడాలి మరి. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలు చేస్తోంది అంటూ.. వాటికోసం నెలకు రూ.6500 కోట్లు ఈనాటి ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనబోయి.. ముఖ్యమంత్రి కేటీఆర్ అని నోరు జారారు. ఆ తర్వాత దానిని సవరిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి అని పలికారు. కాగా జూపల్లి వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## సీఎంకు రియల్ ఎస్టేట్ తప్ప
## స్టేట్ అభివృద్ధి గురించి తెలియదు



తరువాయి భాగం
రోజుకో అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి బీఆర్ఎస్‌పై బురదజల్లడమే పనిగా పెట్టుకుంటూ కాలయాపన చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల్లో, ప్రజల సొమ్ముతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 35 సార్లు ఢిల్లీ వెళ్లారని 35 పైసలు కూడా తేలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 10 శాతం మందికి కూడా రైతుబంధు వేయలేదని,రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఎకరానికి 17,500 కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్తగారి నియోజకవర్గమైన కల్వకుర్తిలో కూడా మహిళలకు తులం బంగారం అందలేదని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు 600 కోట్లు మంజూరు చేయలేక, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ సర్పంచుల ఆత్మహత్యలకు కారణమవుతున్నారని విమర్శించారు. ప్రపంచానికే అన్నం పెట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను వదులుకున్న రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం బాధపడుతున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఆనాడు 11 సంవత్సరాల కిందట పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు పాస్ అయిన ఫిబ్రవరి 18న, పాలమూరులో రైతులు దీక్షకు దిగడం చూస్తుంటే బాధేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**రేవంత్ నిజాయితీ గల మోసగాడు..**
పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడు అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీగల్ల మోసగాడు అని సెటైర్లు వేశారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సోనియా పుట్టినరోజు రెండు సార్లు వచ్చినప్పటికీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి హయాంలో అప్పులు కట్టలేదని రైతుల తలుపులు, స్టార్టర్లు ఎత్తుకెళ్లారని అన్నారు. రేపో మాపో పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మోసం అత్తగారి ఊరు వాళ్లకు కూడా అర్థం అయిందని అన్నారు. రేవంత్ రెడ్డిది తప్పు కాదని, ప్రజలు మోసపోవాలని కోరుకుంటున్నారని గతంలో చెప్పిన ఆయన అదే చేస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కులగణన అని రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేశారని, స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, మళ్లీ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని సొంత భూముల విలువ పెంచుకునేందుకు డ్రామాలు చేస్తున్నారని, రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదని కేటీఆర్ విమర్శించారు.

ఆడబిడ్డలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా రేవంత్ రెడ్డి నెరవేర్చలేదని కేటీఆర్ మండిపడ్డారు. ఆడబిడ్డలకు అరచేతిలో స్వర్గం చూపిండు రేవంత్ రెడ్డి.. అత్తకు రూ. 4 వేలు.. కోడలికి రూ. 2500 అన్నాడు. రూ. 500కు సిలిండర్ అన్నడు. 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ అన్నడు.. ఇప్పటి వరకు ఏదీ లేదని కేటీఆర్ విమర్శించారు. మహిళలు స్కూటీలు ఏమైనయ్ అని ప్రశ్నించాలని.. స్కూటీలు లేవు కానీ లూటీ మాత్రం బాగా నడుస్తుందని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలమూరుపై, ప్రజలపై ప్రేమ లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సీఎం ఢిల్లీకి, విదేశాలకు వెళ్లేందుకు సమయం ఉంది కానీ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై సమీక్షకు మాత్రం సమయం లేదని ఆక్షేపించారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం రేవంత్ రెడ్డి తరం కాదని అన్నారు. మూడెకరాలలోపు పది లక్షల ఎకరాలు తగ్గించి రైతుబంధు వేస్తున్నారని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే పాలమూరుకు నీళ్లు వచ్చాయన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టారు కానీ, డబ్బులు మాత్రం ఇవ్వలేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకపోతే కేసీఆర్ పెట్టిన పథకాలు అన్నీ పోతాయని అన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే అందరి జీవితాలు బాగుపడతాయని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీమంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, సురభి వాణి దేవి, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, అంజయ్య యాదవ్, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ హాజరయ్యారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
19.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com

3

ashokvbnews@gmail.com

**చౌటుప్పల్ కేంద్రంగా గ్రామపంచాయతీ అనుమతులతో నిర్మించిన వెంచర్‌లో ప్లాట్లను విక్రయిస్తున్న విజయ్స్ జేబీస్ ఇన్ఫ్రా గ్రూప్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈ వెంచర్‌పై అధికారులు చర్యలు తీసుకునేంత వరకు వరుస కథనాలను విశాలభారతి ప్రచురించనుంది. అదే విధంగా ఈ వెంచర్‌లో ప్లాట్లను కొనుగోలు చేసి, ఇప్పటికే ఎవరైనా మోసపోతే వివరాలను విశాలభారతి ఈమెయిల్ ashokvbnews@gmail.com ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే పూర్తి ఆధారాలతో వార్తా కథనాలను ప్రచురిస్తాం.**





# ఆరోగ్యశ్రీకి భారీగా నిధులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



పేద, మధ్యతరగతి వర్గాలు అత్యధికంగా ఆధారపడే వైద్య ఆరోగ్య శాఖకు రాష్ట్ర బడ్జెట్‌లో అత్యంత ప్రాధాన్యం ఇస్తామని, రాజీవ్ ఆరోగ్యశ్రీకి సమృద్ధిగా నిధులు కేటాయిస్తామని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ సచివాలయంలో మంగళవారం జరిగిన వైద్య, ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రీ బడ్జెట్ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ఉన్నతాధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. 'గత దశాబ్ద కాలంగా డ్రగ్స్, ఆహార భద్రత, వైద్య విద్య విభాగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ప్రజా ప్రభుత్వంలో ఈ మూడు విభాగాలకు ప్రాధాన్యత ఇచ్చి రాబోయే రోజుల్లో బలోపేతం చేస్తాం. డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ విభాగాలను ఆధునికీకరిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీకి సమృద్ధిగా నిధులు కేటాయించి మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తాం. ఏడాదిలోగా రాష్ట్రంలో వైద్య కళాశాలల భవనాలు, ఆసుపత్రుల నిర్మాణ పనులు పూర్తవుతాయి. కేంద్ర ప్రాయోజిత పథకాలను పెద్ద సంఖ్యలో వినియోగించుకునేందుకు అధికారులు కృషి చేయాలి. జిల్లా కేంద్రాల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్లానిటోరియంలు నిర్మించే ఆలోచన ఉంది' అని పేర్కొన్నారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టియానా, సైన్స్ అండ్ టెక్నాలజీ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక శాఖ ఉప కార్యదర్శి హరిత తదితరులు పాల్గొన్నారు.

**వైద్య, ఆరోగ్య శాఖ ప్రతిపాదనలు..**

వైద్య ఆరోగ్య శాఖకు ఈసారి బడ్జెట్‌లో రూ.17,448 కోట్లు కేటాయించాలని ఆ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ.. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ఈ మేరకు మంగళవారం భట్టి విక్రమార్కను సచివాలయంలో మంత్రి దామోదర కలిశారు. కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత గతేడాది జూలైలో బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. అందులో 202425 ఆర్థిక సంవత్సరానికి గాను వైద్య ఆరోగ్య శాఖకు రూ. 11,468 కోట్లు కేటాయించారు. అయితే ఈసారి గత బడ్జెట్ కంటే రూ.6 వేల కోట్లు అదనంగా కావాలని వైద్య శాఖ సర్కారును కోరింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఇన్సూరెన్స్‌ను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. అలాగే వైద్య చికిత్సల సంఖ్యను పెంచడంతో పాటు ఇటీవలే చికిత్సా ప్యాకేజీల ధరలను కూడా 2025 శాతం మేర పెంచింది. ఈ నేపథ్యంలో ఆరోగ్య పథకాల కోసం రూ.10,469 కోట్లు కేటాయించాలని వైద్యశాఖ సర్కారును కోరింది. అలాగే కొత్త వైద్య కళాశాలలు ఏర్పాటైన నేపథ్యంలో.. వాటికి అవసరమయ్యే భవనాల నిర్మాణాలు, ఇతర మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. మెడికల్ కాలేజీలకు అనుబంధంగా నర్సింగ్ కాలేజీలు కూడా ఏర్పాటు చేస్తామని సర్కారు ప్రకటించింది. దీంతో ఈసారి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించే అవకాశం కనిపిస్తోంది ఒక్క. వైద్య విద్య సంచాలకుల పరిధికే రూ.7,433 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. అలాగే వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ విభాగానికి 4,542 కోట్లు, ప్రజారోగ్య సంచాలకుల విభాగానికి రూ.1,901 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించారు. ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో పడకుండా ఉండాలంటే ప్రతీనెలా రూ.75100కోట్లు విడుదల చేయాలని దామోదర కోరారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భూభారతి

- కొత్త సమస్యలు రాకుండా విధివిధానాలు
- అమల్లోకి వచ్చాక రాష్ట్రంలో పెనుమార్పులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



భూభారతి కొత్త చట్టం భూ యాజమాన్య హక్కులనే కాకుండా జీవితాలకు ఆత్మగౌరవాన్ని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తీసుకువస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ చట్టం తరతరాలుగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతుందని తెలిపారు. మంగళవారం మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థలో భూ భారతి చట్టం విధివిధానాలు రూపొందించడంపై కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. కొత్త సమస్యలు తలెత్తకుండా ఉన్న సమస్యలు పరిష్కరించేలా, రైతులకు ప్రయోజనం చేకూర్చేలా, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విధివిధానాలను రూపొందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. చిన్న తప్పులకు కూడా అవకాశం లేకుండా పకడ్బందీగా విధివిధానాలను రూపొందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

సచివాలయంలో కూర్చుని నిబంధనలు తయారు చేయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ విస్తృత స్థాయిలో అధికారులు, మేధావులు, అనుభవజ్ఞుల సలహాలు, సూచనలు తీసుకుని అందరి అభిప్రాయాలు క్రోడీకరించి విధివిధానాలను తయారు చేస్తున్నామని పొంగులేటి తెలిపారు. నూతన చట్టం అమల్లోకి వచ్చాక తెలంగాణలో పెనుమార్పులు తీసుకురాబోతుందన్నారు. తెలంగాణ ప్రజలకు సమగ్ర రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో సీఎం రేవంత్ ఆలోచనలకు అనుగుణంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామన్నారు. భూ హక్కుల పరిరక్షణ, భూ లావాదేవీలలో పారదర్శకత, రెవెన్యూ సేవలను సులభతరం చేయడమే చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు. భవిష్యత్తులో మెరుగైన విధానాలను, సాంకేతికతను ఉపయోగించుకుని భూ పరిపాలనను సమర్థవంతంగా కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశాల్లో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, సీసీఎల్ఏ పీడీ సీఎంఆర్వో, మకరంద్, భూ చట్టాల నిపుణుడు సునీల్, పలువురు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.




# "విజయ్స్ జేబి ఇన్ఫ్రా" ప్రీలాంచ్ పేరుతో మోసం

- రేరా రిజిస్ట్రేషన్లు లేకుండానే వెంచర్ ఏర్పాటు
- అనుమతి లేకుండా పుట్టుకొచ్చిన వెంచర్లు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- రంగురంగుల బ్రోచర్లతో, ఆకట్టుకునే టీవీ ప్రకటనలతో యథేచ్ఛగా వ్యాపారం
- అమాయకులకు అంటగడుతున్న విజయ్స్ జేబీ ఇన్ఫ్రా గ్రూప్స్

> "హైదరాబాద్ కేంద్రంగా అనుమతి లేని రియల్ ఎస్టేట్ యథేచ్ఛగా సాగుతోంది. నిర్మాణ అనుమతులు ఉండవు. రేరా గుర్తింపు ఇవ్వదు. కానీ ప్రాజెక్టు బ్రోచర్లపై నిర్భయంగా టీఎస్ రేరా, హెచ్ఎండీఏ, డీటీసీపీ లోగోలను వాడేసుకుంటారు. ఇక వందల ఎకరాల్లో వెంచర్లను డెవలప్ చేస్తున్నామంటూ రంగు రంగుల గ్రాఫిక్ వీడియోలకు తోడు, సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల ద్వారా చేసుకునే మార్కెటింగ్ జిమ్మిక్కులు అమాయకులను బలిపీఠం ఎక్కిస్తున్నాయి. దీంతో హైదరాబాద్ కేంద్రంగా ఎంతో విశ్వసనీయత కలిగిన రియాల్టీ మార్కెట్‌కు అక్రమాల మచ్చ పడుతోంది. కనీసం పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం గానీ, చర్యలు తీసుకోవాల్సిన టీఎస్ రేరా అటు వైపు కన్నెత్తి చూడకపోవడమే అక్రమ వ్యాపారులకు వరంగా మారితే, కొనుగోలుదారులదారుల మెడకు ఉరితాడైపోతుంది.




**రంగారెడ్డి బ్యూరో, విశాల భారతి :**

అనుమతి లేని వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి అమాయకులకు అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. వాటిని కొనుగోలు చేసిన ప్రజలు రిజిస్ట్రేషన్, ఇంటి నిర్మాణ అనుమతులు, బ్యాంకు లోన్ పొందే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంచర్‌కు డీటీసీపీ, అనుమతులున్నాయంటూ, తక్కువ రేటు, ఇన్‌స్టాల్‌మెంట్, స్పాట్ రిజిస్ట్రేషన్ల అంటూ కళ్లబొల్లి మాటలతో అమాయకులను బోల్తా వేస్తున్నారు. అందమైన కరపత్రాలు ముద్రించి అరచేతిలో స్వర్గాన్ని చూపుతూ కొనుగోలుదారులకు ప్లాట్లు అంటగడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా 598 చదరపు మీటర్ల విస్తీర్ణం దాటిన ఏ రియల్ ఎస్టేట్ వెంచర్ అయినా ఎనిమిది ప్లాట్లను మించి నిర్మించిన ఏ అపార్ట్మెంట్ అయినా టీఎస్ రేరా (తెలంగాణ స్టేట్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ) అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.

విజయ్ జేబి టెర్రా ఇన్ఫ్రా పేరుతో రియల్ మోసం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లాకు పక్కనే ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ గ్రామ పరిధిలో రియల్ వ్యాపారానికి విజయ్ జేబి ఇన్ ఫ్రా గ్రూప్స్ జేబీస్ టెర్రా గ్రీన్ హిల్స్ పేరిట ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారం నడిపిస్తోంది. రియల్ ఎస్టేట్ రెగ్యులర్టీ అథారిటీ ఆమోదం లేకుండానే ప్లాట్లను విక్రయిస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. కేవలం పేద మధ్యతరగతి వర్గాలను లక్ష్యంగా చేసుకుని, తక్కువ ధరకే అన్ని అనుమతులు, రేరా అమోదంతో విల్లా ప్లాట్ల పేరిట విక్రయించి సొమ్ము చేసుకుంటోందని తెలిసింది. నేరుగా ఇంటి నిర్మాణాలు చేసుకునేలా, అన్ని బ్యాంకు లోన్లను ప్లాట్లను కొనుగోలు చేయవచ్చని అమాయకులకు ఎర వేస్తోంది.

**డీటీసీపీ, రెరా అనుమతులు లేకుండానే వెంచర్ నిర్మాణం...**

వ్యవసాయ భూములను ప్లాట్లుగా విక్రయించాలంటే ముందుగా నాలా కన్వర్షన్ చేయాలి. ఆ తర్వాత డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ లేదా హెచ్ఎండీఏ వంటి సంస్థల ద్వారా నిర్మాణ అనుమతులు పొందాలి. నిర్మాణ అనుమతి కోసం నీటి పారుదల, రెవెన్యూ, మున్సిపల్ శాఖల నుంచి ధ్రువీకరణ పత్రాలు జత చేయాల్సి ఉంటుంది. వెంచర్‌లో పది శాతం స్థానిక సంస్థలకు కూడా రిజిస్ట్రేషన్ చేయాలి. వెంచర్‌కు అప్రోచ్ రోడ్డు 60 ఫీట్లు, లోపల 40 ఫీట్ల రోడ్డు, 33 ఫీట్ల వెడల్పు రోడ్డు ఏర్పాటు చేయాలి. పాఠశాల, పార్కు, గుడి, కమ్యూనిటీ హాలు, హెల్త్ సెంటర్, ఓవర్ హెడ్ ట్యాంకు అవసరాలకు స్థలం కేటాయించాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్‌లైన్‌లు వంటి అభివృద్ధి పనుల ప్లానింగ్తో రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రేరా) అనుమతి పొందాల్సి ఉంటుంది. ఇవేవీ లేకుండానే ఇరుకు రోడ్లతో వెంచర్లకు తెర దీశారు. ప్రభుత్వానికి అనుమతుల రూపంలో వచ్చే ఆదాయానికి గండి కొడుతూ, నిబంధనలను పాతరేసి వెంచర్లను అమ్మి జేబులు నింపుకొంటున్నారు. దీంతో ఇలాంటి ప్రాజెక్టుల్లో కొనుగోలు చేసిన ప్రజలు క్రమబద్ధీకరణ, ఇంటి నిర్మాణానికి అనుమతులకు ఫీజులు, పెనాల్టీలు చెల్లించాల్సి వస్తుంది.

**రేరా రిజిస్ట్రేషన్లు లేకుండానే..**

నిబంధనల ప్రకారం ఒక రియల్ ఎస్టేట్ వెంచర్‌ను ఆవిష్కరించాలంటే రేరా (రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ యాక్టు) 2016 అనుసరించి ముందుగా ప్రమోటర్లు తమ వెంచర్‌కు సంబంధించిన అన్ని వివరాలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రాష్ట్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్లను అదుపు చేయడం, కొనుగోలుదారుల హక్కులకు రక్షణ కల్పించడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని 2016 రేరా చట్టం అనుగుణంగా 2018, సెప్టెంబర్ 22న సర్క్యులర్ నంబరు 1/2018 ద్వారా తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్ నిబంధనలు కఠినంగా అమలు చేయా లని ఆదేశాలు జారీ చేసింది. దాని ప్రకారం అనుమతులు పొందిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో 500 చదరపు గజాలపైన, లేదా 8 ప్లాట్లకు మించి ఏర్పాటు చేసే వెంచర్లను కచ్చితంగా తెలంగాణ స్టేట్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటర్ అథారిటీ (టీఎస్ రేరా) కింద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా వెంచర్ ఏర్పాటు చేయాలనుకునే ప్రమోటర్లు ముందుగా అన్ని ధ్రువీకరణ పత్రాలతో పాటు ప్రాజెక్టు వ్యయంలో కొంత శాతం ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. రేరా అనుమతులు లభించిన తర్వాతే డిస్ట్రిక్ట్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఈ అనుమతులు పొందేందుకు నిర్ణీత నిబంధనల ప్రకారం అన్నీ సక్రమంగా ఉంటేనే సంబంధిత అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత ఆమోద ముద్ర వేస్తారు. అయితే జిల్లాలో ఎక్కడా దీన్ని పాటిస్తున్న దాఖలాలు లేవు. అంతేకాకుండా రేరా కింద ఒక వెంచర్‌ను రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు నాలుగు ఎకరాల లోపు అయితే రూ.5 లక్షలు, 4 నుంచి 10 ఎకరాల్లోపు రూ.10 లక్షల మేర ప్రభుత్వానికి ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ప్రమోటర్లు కొనుగోలుదారులను మభ్యపెట్టి డీటీసీపీ అనుమతులను ముందు పెట్టి ప్లాట్ల విక్రయాలు జరుపుతున్నారు.

వెంచర్ ఏర్పాటు చేసే స్పష్టమైన హద్దులతో కూడిన రేఖా చిత్రం, జియో కోఆర్డినేషన్ పాయింట్లతో కూడిన జీపీఎస్ మ్యాప్ వంటి కాపీలను కూడా అందజేయాల్సి ఉంటుంది. వెంచర్లకు జరిగే విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్ కాపీలు వంటివి అందజేయాల్సి ఉంటుంది. ఇవన్నీ జరిగిన తర్వాతే వెంచర్లలో అమ్మకాలు, కొనుగోలు జరపాల్సి ఉంటుంది. రేరా అనుమతి లేకుండా వెంచర్ల ప్రకటన జారీ చేయడం కానీ, బ్రోచర్లు ముద్రించడం, భూమి అభివృద్ధి చేయడం వంటివి చేయరాదని నిబంధనలు ఉన్నాయి.

**జేబీ పేరిట ప్రీ లాంచ్ మోసాలు...**

ఎలాంటి అనుమతులు, రేరా ఆమోదం లేకుండా కేవలం కాగితాలు, వెబ్‌సైట్, కరపత్రాలపై అక్రమంగా రేరా, హెచ్ఎండీఏ, డీటీసీపీ లోగోలను కూడా విజయ్స్ జేబీ ఇన్ఫ్రా గ్రూప్స్ వినియోగించింది. దీంతోపాటు తక్కువ ధరకే ప్లాట్లు అంటూ, ఓపెన్ ప్లాట్లపై లోన్లతో సామాన్యులకు ఎర వేస్తోంది. ఇలా కాగితాలకే పరిమితమైన ప్రాజెక్టులో ప్లాట్లను యథేచ్ఛగా విక్రయిస్తూ ప్రీ లాంచ్ పేరిట మోసాలకు పాల్పడుతోంది. కనీసం కనీసం జేబీస్ టెర్రా గ్రీన్ హిల్స్ ప్రాజెక్టు వివరాలు కూడా టీఎస్ రేరా అధికారిక వెబ్‌సైట్‌లో కనిపించడం లేదు. అంటే ఎలాంటి ఆమోదం లేకుండానే రేరా ఆమోదం ఉందంటూ మోసాలకు పాల్పడుతున్నా... అటు ప్రభుత్వ యంత్రాంగం చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అదేవిధంగా చౌటుప్పల్ సమీపంలోనే జేబీ ఇన్ ఫ్రా ప్రాజెక్టు పేరిట అన్ని అనుమతులతో ఓ నిర్మాణ సంస్థ ఓపెన్ ప్లాట్లను విక్రయిస్తోంది. దానిని పోలినట్లుగానే జేబీ ఇన్‌ఫ్రా గ్రూప్ పేరిట అదే ప్రాంతంలో వెంచర్లను ప్రారంభించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ క్రమంలో కొనుగోలుదారులే అన్ని సరిచూసుకున్న తర్వాతే ప్రాజెక్టులలో ప్లాట్లను కొనుగోలు చేయాలని, లేదంటే రియల్ ఎస్టేట్లో అధిక లాభాల ఆశతో మోసపోయే ప్రమాదం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో డీటీసీపీ, హెచ్ఎండీఏ, రేరా వంటి సంస్థలు కూడా అమాయకులు మోసపోకుండా ఇలాంటి అక్రమ లావాదేవీలపై దృష్టి పెట్టకపోతే సామాన్యుల కష్టార్జితం దొంగల జేబుల్లోకి చేరనుంది.

VIJAY'S JB INFRA GROUP

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
19.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# రైతుల గోడు పట్టదా... రేవంత్ రెడ్డి?

- సాగుకు నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయి
- కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తగులుతుంది.
- తక్షణమే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగంలో తేవాలి
- ప్రభుత్వానికి జల విధానం లేదా ?
- మహిళలకు ఏమీ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం.
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం.
- పెద్దగట్టు జాతరలో బోనం ఎత్తిన కవిత



**సూర్యాపేట,విశాలభారతి:**

ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వకపోవడంతో రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల గోడు పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు ఎండి రైతులు ఆందోళన చెందుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇంకా మాటలు చెబుతూ మభ్యపెడుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తలుగుతుందని శపించారు. తెలంగాణకు నీళ్లు మలపాలన్న సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని, రాజకీయ కక్షతో మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామివారి జాతరలో ఎమ్మల్సీ కవిత పాల్గొని చౌడమ్మ తల్లికి బోనం సమర్పించారు. లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న అనంతరం సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 199 టీఎంసీలతో బనకచర్లలో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని, అనుమతులతో ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ మన ముఖ్యమంత్రి మాత్రం కనీసం నాగార్జున సాగర్ ను కూడా మన ఆధీనంలోకి తీసుకురాలేకపోయారని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో కేసీఆర్ గోదావరి జలాలను పారించారని, కృష్ణా పరివాహక ప్రాంతంలోనూ గోదావరి నుంచి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా లక్షా 22 వేల ఎకరాలకు నీళ్లు అందించారని వివరించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు. రాజకీయ కక్షతోనే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని ఇంజనీర్లు చెబుతున్నారని చెప్పారు. మరో 40 రోజుల పాటు నీళ్లు ఇస్తేనే పంటలు చేతికొచ్చే అవకాశం ఉంటుందని, అయినా రాష్ట్రప్రభుత్వం మాత్రం నీళ్లు ఇవ్వడం లేదని ఎండగట్టారు. పోయిన ఏడు నీళ్లు ఇవ్వక సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో 4 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని, నీళ్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్లనే అప్పుడు పంటలు ఎండిపోయాయని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయంటే ఆ పాపం, ఉసురు మంత్రి ఉత్తమ్ కు తగులుతుందని స్పష్టం చేశారు. జిల్లా మంత్రియే కాకుండా సాగునీటి శాఖ మంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వని మంత్రి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజంతా కేసీఆర్ ను తిట్టుకుంటూ తిరిగితే కాంగ్రెస్ నాయకులకు ఒరిగేదేమీ లేదని, ప్రజల కోసం పని చేయాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కేసీఆర్ ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల ప్రేమతో పరిపాలించారని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఏ ఒక్క అంశంపై ఆలోచన చేయకుండా పాలిస్తున్నారని చెప్పారు. 14 నెలల్లో 30 సార్లు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారని,ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారని విమర్శించారు.మహిళలకు ఏ ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదన్నారు. మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదు. ఏం చేశారో చెప్పడానికి ప్రభుత్వ పెద్దలు చర్చకు రావాలి" అని సవాల్ చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట వేశామని, మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేదని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో మతకల్లోలం లేని ప్రాంతమే లేదని, కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఏ వర్గానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎస్సీ, బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నదని ఎత్తిచూపారు. గందరగోళం.. కాకిలెక్కలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెల్లదీస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ గల్లా పట్టుకొని అడిగితే రైతు రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ ఎవరికీ సంపూర్ణంగా రుణ మాఫీ కాలేదని చెప్పారు. రైతుభరోసా ఒక్కో గ్రామంలో సగం మంది రైతులకు కూడా రాలేదని అన్నారు. రైతులను కూడా మోసం చేస్తూ రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందుతున్నారని విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గాధరి కిషోర్, బొల్లం మల్లయ్య యాదవ్, కంచర్ల భూపాల్ రెడ్డి, నాయకులు పుట్ట కిషోర్, బూర బాల సైదులు గౌడ్, షేక్ రఫీ, మద్ది శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



**మద్దిరాల, విశాలభారతి;**



మద్దిరాల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డిల సహకారంతో పదవ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,సభ్యులు మరికంటి అశోక్, టీచర్లు సుభాషిని, సరిత, షాహెరా, రాజేశ్వేరి, ధనలక్ష్మి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యర్థుల్లో కొమురన్న కల్లోలం



## సాధారణ వ్యక్తిని చూసి జంకుతున్న పోటీదారులు

- ఎలాంటి వ్యసనాలు లేనివ్యక్తిపై అవివేకపు వ్యాఖ్యలు
- అయినా అందరి దృష్టి మల్క కొమురయ్యవైపే..
- ఇప్పటికే 15 ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల మద్దతు
- ఏకమవుతున్న బీసీ సంఘాలు.. ఐక్యమవుతున్న ఓటర్లు

**హైదరాబాద్, విశాలభారతి:**

ఆయన ఆహార్యం అత్యంత సాధారణం.. నిజ జీవితం నిరాడంబరం.. ఎలాంటి సందర్భాల్లోనైనా చిరుమందహాసం.. అనవసరపు ఆరోపణలు అడ్డొస్తున్నా అణకువతోనే అందరి దరిచేరుతున్న సహనశీలి.. మాటలతో కాదు.. చేతలే తనను చేరదీస్తాయని నమ్మిన సాదాసీదా వ్యక్తి. ఆడంబరాలకు తావివ్వని రైతు కుటుంబం నుంచి అత్యంత సామాన్యుడు..! ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాడు. హంగూ ఆర్భాటాలే లేని ఆ వ్యక్తి ఎదుటివారిని హడలెత్తిస్తున్నారు. అర్థం కాని వ్యూహాలతో, ఒక్కో మెట్టు ఎక్కినట్టు అంతకంతకూ ఆదరణ పోదిచేసుకుంటూ ప్రచారంలో ముందుంటున్నాడు. ఎవరెన్ని తప్పుడు ప్రచారాలు లేవనెత్తి పక్కదారి పట్టించేందుకు విఫలయత్నం చేస్తున్నప్పటికీ.. తన పనిలో తాను ప్రశాంతంగా లీనమైపోతున్నాడు. మొన్నటివరకు మల్క కొమురయ్య కాస్త మన కొమురన్నగా వేనోళ్ల వినబడుతుందంటే అనతికాలంలో అందరి హృదయాల్లో ఎలాంటి ముద్రవేసుకున్నాడో అర్థమైపోతోంది.కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక రాజకీయాలకు కొత్త నాంది పలుకుతోంది. రాజకీయ నేపథ్యమే లేని ఓ సామాన్యుడు బరిలో నిలవడం, రోజురోజుకూ విశేష స్పందన వస్తుండటం ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తోంది. రాజకీయ అరంగేట్రం చేసిన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యను మానసికంగా బలహీనపరచాలని సోషల్ మీడియాల్లో తప్పుడు ప్రచారాలు లేవనెత్తినా విద్యావంతులు, ఉపాధ్యాయులు, మహిళా టీచర్లు వాటిని స్వాగతించడం లేదు. పుట్టిన గడ్డపై స్వచ్ఛందంగా సేవచేస్తున్న వ్యక్తిపై నిందారోపణలు చేయడం, అవివేకపు వ్యాఖ్యలు చేయడం వెగటు పుట్టిస్తోందని మండిపడుతున్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చినవారు ఏ రంగంలోనూ రాణించి ఎదగొద్దా అంటూ విమర్శకుల నోళ్లకు తాళం వేస్తున్నారు. ప్రజలకు ప్రత్యక్ష సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చిన మల్క కొమురయ్య అరంగేట్రాన్ని జీర్ణించుకోలేకపోతున్న ప్రత్యర్థులు.. ఉపాధ్యాయులు, ఓటర్ల మద్దతుకు ఎప్పుడో దూరమయ్యారు. ప్రత్యర్థులకు పరోక్షంగా మద్దతిస్తున్న పార్టీలు, కొన్ని సంఘాల్లో ఆధిపత్య కుంపట్లు, అంతర్గత పోరుతో సతమతమవుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమురన్న నిరాడంబరత ఎదుట నిలవలేకపోతుండటం గమనార్హం. ఎవరి అండా లేకుండా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన కొమురయ్య ఇప్పుడు పదుల సంఖ్యలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలూ, బీసీ సంఘాలూ మద్దతు ప్రకటిస్తుండటం ఆయన విజయాన్ని నల్లేరు మీద నడకేనన్నట్టుగా మారుస్తున్నాయి.

### పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటుండు..

సాధారణ కుటుంబం నుంచి విద్యావంతుడై, అనంతరం విద్యావెలుగులు పంచాలనే సదుద్దేశంతో విద్యాసంస్థలు నెలకొల్పిన కొమురయ్య ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది ఉపాధికి తోడ్పడుతున్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు శక్తిమేరకు అండగా నిలుస్తున్నారు. విద్యను వ్యాపారంగా కాకుండా సేవా దృక్పథంతో కొనసాగిస్తూ పుట్టిన గడ్డకు రుణం తీర్చుకుంటున్నాడు. ఇతర ఏ రాష్ట్రానికిగానీ, ఇతర ప్రాంతాలకుగానీ వెళ్లకుండా పుట్టిన గడ్డపైనే కొమురయ్య సేవలందిస్తున్నారు. కానీ కొందరు అవివేకపు చర్యలతో ఆయనపై తప్పుడు ప్రచారానికి తెరలేపడం ఏవగింపుగా మారింది. ఓ సామాన్యుడు ఉన్నత శిఖరాలకు వెళ్లొద్దనే ధోరణితో వారి కుత్సిత బుద్ధి, కుచించుకుపోయిన మనస్తత్వాన్ని వెళ్లగక్కుతున్నారు. విద్యావంతుడిగా, సౌమ్యుడిగా, బీసీ బిడ్డగా ఉండటమే పాపమన్నట్టు కొందరు అగ్రకుల దురహంకారంతో ప్రజలను పక్కదారి పట్టించేలా వ్యవహరించడం సర్వత్రా అభాసుపాలవుతున్నారు.

### సమస్యలపైనే ఫోకస్

మభ్యపెట్టి పబ్బంగడుపే వైఖరి తనదికాదంటూ ఘంటాపథంగా చెబుతున్న మల్క కొమురయ్య.. మాటలతో కాదు చేతల్లోనే చూపిస్తానంటూ పదేపదే చెబుతున్నారు. అన్నట్టుగానే టీచర్లు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని వాటిపైనే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మహిళా ఉపాధ్యాయుల విషయంలోనూ ప్రత్యేకంగా దృష్టిసారించారు. వేతనాలు, సెలవులు, ఇతర సౌకర్యాలపై ప్రతి వేదికపైనా డిమాండ్ వినిపిస్తున్నారు. విద్యావ్యవస్థలోనూ పేరుకుపోయిన సమస్యలపై కాంగ్రెస్ సర్కారును నిలదీస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు కొమురయ్యకు మద్దతు ప్రకటించాయి. మండలిలో బలమైన గొంతుకగా మల్క కొమురయ్య మారబోతున్నారని స్పష్టం చేస్తున్నారు. వివిధ జిల్లాలకు ప్రచారానికి వెళ్తున్న కొమురయ్యకు టీచర్ల నుంచి వస్తున్న స్పందన కూడా ప్రత్యర్థుల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే దుష్ప్రచారాలకు పాల్పడుతున్నట్టు ఉపాధ్యాయులు, సంఘాలు భావిస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో కొమురయ్య ప్రచారం పదునెక్కింది. మీలో ఒకడిగా ఉంటూ.. మీకోసం పనిచేస్తానంటూ ఆయన సవినయంగా చేతులు జోడిరచి విన్నవిస్తుండటం టీచర్లు, ఓటర్ల హృదయాలను తాకుతోంది.

# పురపాలక సంఘం ఆధ్వర్యంలో పనులు భేష్

- జిల్లా కలెక్టర్ దిశానిర్దేశ్యంతో పనులు మరింత వేగవంతం.

**సూర్యాపేట,విశాలభారతి:**

పెద్దగట్టు జాతర ఫిబ్రవరి 16 నుండి ప్రారంభమై 20 వరకు సాగే జాతరలో వచ్చే భక్తులు, ప్రజలకు పురపాలిక ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ పనులు ఎప్పటికప్పుడు భేష్ అనిపిస్తున్నాయి. భక్తులు మొక్కులు తీర్చానున్నడంతో జెట్టింగ్ మిషన్ ద్వారా రక్తపు మరకలు కనిపించకుండా శుభ్రం చేయడం జరిగింది. అదేవిధంగా పలు ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు అధికంగా త్రాగునీటిని వినియోగించుకొని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదే విదంగా జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పారిశుధ్య కార్మికులను నిర్దేశించిన ప్రాంతాలలో ఉంచి ఎప్పడికప్పుడు పాటిశుధ్య పనులు చేపడుతున్నారు. జిల్లా కలెక్టర్ దిశనిర్దేశ్యంతో దురాజ్ పల్లి జంక్షన్ నుండి గుడి చుట్టూ 8 జోన్లు ఏర్పాటు చేయడంతో పనులు మరింత వేగవంతంగా సాగుతున్నాయి. జాతరలో జోన్లల వారీగా కేటాయించి పారిశుధ్య పనులు చేయుటకు మూడు షిఫ్టుల వారీగాసిబ్బందికి డ్యూటీలు కేటాయించారు . షిఫ్ట్ ఒక్కంటికి 130 మంది పారిశుద్ధ్య కార్మికులను, 48 బాక్స్ మొబైల్ టాయిలెట్స్ క్లినింగ్ కు షిఫ్ట్ కు 16 మంది స్కా వెంజర్లు, 7 పర్మినెంట్ టాయిలెట్లు క్లినింగ్ కు 14 మంది స్కావెంజర్లు నియమించారు. వీరితో పనులు చేయించుటకు గాను 12 మంది జవాన్లు, 24 మంది సూపర్ వైజర్లు.24 మంది జోనల్ ఆఫీసర్లు ముగ్గురు శానిటరీ ఇన్స్పెక్టర్లు, మరుగుదొడ్ల క్లినింగ్ పనులు పర్యవేక్షణ చేయుటకు



ముగ్గురు ని నియమించారు. జాతరలో చెత్త డంపింగ్ చేయుటకు గాను షిఫ్టుకు 4 ట్రాక్టర్లను ఏర్పాటు చేసి భక్తులు, ప్రజల మన్ననలు పొందుతున్నారు.

## హాకీ స్టిక్స్ వితరణ



బాల్కొండ,విశాలభారతి:

భీమ్‌గల్ మండలం పల్లికొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన జంగం రజిత భర్త ఎడ్ల శేఖర్ క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు.పాఠశాలకు 20 హాకీ స్టిక్స్ వితరణ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులురాలు అనురాధ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు దేవానపల్లి రాజన్న,కొంగ నర్సయ్య,రావూట్ల నాగయ్య,సీనియర్ ఉపాధ్యాయులు శ్యాం,విట్టల్ గౌడ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# గతంలో ధర్నా చేసిన స్థలంలోనే కెసిఆర్ హామీలు ఇచ్చారు

- ఆ హామీలు ఎక్కడ....
- రైతుల పేరుతో కేటీఆర్ దొంగ దీక్షలు
- గత ప్రభుత్వం చేసిన రుణ మాఫీ మిత్తేలకే సరిపోయాయి
- అధికారం కోల్పోవడం జీర్ణించుకోలేక విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్న కేటీఆర్
- కేటీఆర్ ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్

ఆమనగల్లు, విశాలభారతి :

కల్వకుర్తి అభివృద్ధిని అడ్డుకునేందుకే ధర్నలు, దీక్షలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శిస్తున్నారని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాజభోగం అనుభవించి పదవులు పోయిన తర్వాత చిల్లర రాజకీయాలు చేస్తూ 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు. మంగళవారం ఆమనగల్లులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసుకుంటూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన రుణ మాఫీ మిత్తేలకే సరిపోయాయన్నారు . కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాలువల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే... ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ల సహకారంతో రూ.47 కోట్లు రైతుల నష్టపరిహారం అందించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల(బీసీ) గణన, ఎస్సీ వర్గీకరణతో పాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పేదల అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మా ప్రాంతంలో రోడ్లు అభివృద్ధి కావొద్దా అని ప్రశ్నించారు. గతంలో ధర్నా చేసిన స్థలంలోనే కెసిఆర్ హామీలు ఇచ్చిరాని ఆ హామీలు ఏమయ్యాన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అద్యక్షులు యట నరసింహ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్ , బిచ్య నాయక్, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, డిసిసి ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు చేగూరు వెంకటేష్,ధనంజయ ఖలీల్, అప్పం శ్రీను, శివలింగం, హలీం,ఖాదర్, కరీం, ప్రసాద్, ఖాదర్ ఖాద్రి, , మాజీ ఎంపీపీ అనిత విజయ్, కాలే మల్లయ్య,డైరెక్టర్ పాండురంగయ్య, శ్రీశైలం, గాజుల శీను, అంజద్ ఖాన్, రహీం, ఎన్ఎస్ఈ కార్యదర్శి ఫరీద్, సురేష్ నాయక్, మీడియా కన్వీనర్ నాజర్, శీను, విజయ్ రాథోడ్, మెకానిక్ బాబా, శేఖర్ గౌడ్, గాజుల శీను, రఫీ తదితరులు పాల్గొన్నారు.





# మల్క కొమురయ్యకు పెరుగుతున్న ఆదరణ

- ప్రచార హోరు.. అన్నివైపులా మద్దతు జోరు
- మల్క కొమురయ్యను గెలిపించుకుంటామని పెద్ద యెత్తున నినాదాలు
- మద్దతు ప్రకటించిన టీఎస్సీఎస్టీయూఎస్, టీటీయూ
- పేదల కోసం పనిచేసే వ్యక్తులు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు
- గెలిపించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపు

## పేదల కోసం పనిచేసే కొమురన్న, అంజిరెడ్డి

అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి మంచి గుర్తింపు తెచ్చిన గొప్ప నాయకుడు ప్రధాని మోడీ అని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని విద్యానగర్ ఎస్ బి ఐ బ్యాంకు పైన మల్కాపూర్ రోడ్డులో ఉన్న బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య, పట్టా భద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డిలు పోటీలో ఉన్నారని, వీరు పేదల కోసం విద్యావంతుల కోసం పనిచేసే వ్యక్తులు కాబట్టి ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు ఆయన విజ్ఞప్తిచేశారు. తెలంగాణలో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టా భద్రుల ఎమ్మెల్సీల గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

కరీంనగర్,విశాలభారతి:

కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు టీచర్ల సంఘాల నుంచి మద్దతు పెరుగుతోంది. తాజాగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోతు కిషన్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిమల్ల చిట్టిబాబు ఓ ప్రకటన విడుదల చేశారు. వారు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ టీచర్లకు క్యాడర్ సంఖ్యతో సంబంధం లేకుండా ప్రమోషన్లు ఇప్పించడం, ఎస్సీల రిజర్వేషన్లు జనాభా ఆధారంగా 18 శాతం పెంచేందుకు కృషి చేయడం, ఎస్సీ, ఎస్టీలకు అన్ని క్యాడర్లలో ఎస్సీలు 18 శాతం, ఎస్టీలు 10 శాతం ఉండేలా బ్యాక్ లాగ్ ప్రమోషన్లు ఇప్పించడం, ఎమ్మెల్సీ కోటా నిధులను ఎక్కువగా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి వెచ్చించడం, జీవో నం.342 ప్రకారం పీజీ, ఎం.ఫిల్, పీహెచ్ డీ లాంటి ఉన్నత చదువులకు అవకాశం కల్పిస్తానని మల్క కొమరయ్య ఇచ్చిన హామీ మేరకు ఆయనకు మద్దతు తెలియజేస్తున్నట్లు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పేర్కొన్నారు. కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల్లోని ఎస్సీ, ఎస్టీ టీచర్లందరూ మల్క కొమరయ్య విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని బానోత్ కిషన్ నాయక్, గిరిమల్ల చిట్టిబాబు కోరారు. కొమరయ్యకు తెలంగాణ టీచర్స్ యూనియన్(టీటీయూ) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు టీటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మునగాల మణిపాల్ రెడ్డి, పోలంపెల్లి ఆదర్శన్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మల్క కొమరయ్య గెలుపు కోసం నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని టీటీయూ జిల్లా, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు, కార్యకర్తలంతా కలిసి కృషి చేయాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. టీఎస్సీఎస్టీయూఎస్, టీటీయూ తనకు మద్దతు ప్రకటించడంపై టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య హర్షం వ్యక్తం చేశారు.

**మల్లె పువ్వులాంటి మనసున్న మల్క కొమురన్న**

**- జాజుల శ్రీనివాస్ గౌడ్**

బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కరీంనగర్‌లో మల్క కొమరయ్యను కలిసి తమ మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ.. క్లీన్ ఇమేజ్ ఉన్నటువంటి మచ్చలేని మనిషి మల్లె పువ్వు లాంటి మనసున్న మల్క కొమరన్నను మనం ఈసారి గెలిపించుకుంటే చట్టసభలకు పంపిస్తే బీసీ వాదం బలపడుతుందన్నారు. కొమరన్న గెలిస్తే బీసీలందరు గెలిచినట్టే అని తద్వారా బీసీల రాజ్యాధికారం త్వరలో వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు రాజకీయాలకు సంఘాలకు అతీతంగా మల్క కొమరన్నకు మద్దతు తెలిపితే బీసీ బిడ్డ చట్టసభల్లోకి పోతే మన బీసీల సమస్యలు గానీ అటు ఉపాధ్యాయుల సమస్యలు గాని బలంగా వినిపించే అవకాశం ఉందన్నారు. బీసీలంతా ఐక్యమై కొమరన్నకు బాడీ మెజార్టీ ఇచ్చి చట్టసభలకు పంపాలని బీసీ లందరికీ విజ్ఞప్తి చేశారు.

**పీఆర్‌టీయూను నమ్మే పరిస్థితి లేదు**

**మల్క కొమురన్న**

రోజురోజుకీ తనకు మద్దతు పెరుగుతుందని, పిఆర్టియును నమ్మే పరిస్థితి ఇప్పుడు లేదని మల్క కొమురయ్య అన్నారు. ఆ సంఘంలోనే నాలుగైదు వర్గాలు అయ్యాయని, తాజాగా బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తన బృందంతో కలిసి నాకు మద్దతివ్వడం చాలా సంతోషకరమని, ఖచ్చితంగా వారి నమ్మకాన్ని వమ్ము చేయనని అన్నారు. తనకు అవకాశం కల్పించి చట్టసభకు పంపిస్తే టీచర్ల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తానని, నిత్యం అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులను కలిసిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య.. కరీంనగర్, జగిత్యాల జిల్లాలో మంగళవారం పర్యటించారు. కరీంనగర్ జిల్లా నగునూర్, గంగాధర, జగిత్యాల జిల్లా కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కాలేజీ కొడిమ్యాల సంద్రాల పల్లి కేజీబివి, కొడిమ్యాల మండలం తిర్మలాపూర్, పూడూర్, నమిలికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. ఈనెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు.







# పెద్దగట్టు జాతర వద్ద భద్రత పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్

- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేట,విశాలభారతి:

పెద్దగట్టు జాతర వద్ద మంగళవారం భద్రత పరిశీలించి అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ సూచించినారు. విలువైన వస్తువులు జాగ్రత్తగా ఉంచుకోవాలని భక్తులు కోరారు. దొంగతనాలు, ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు తీసుకున్నామని అన్నారు. కరెంట్ పోల్స్, కరెంట్ వైర్స్ పట్టుకోవద్దు అని కోరారు. ఎగ్జిబిషన్ నందు పిల్లలను పట్టుకొని తిరగాలి అజాగ్రత్తగా ఉండవద్దు అని అన్నారు. భక్తుల అవసరాల దృష్ట్యా ఎక్కడికక్కడ బారికెడ్స్ ఏర్పాటు చేశాము వాటిని దాటుకుంటూ, దూకుకుంటూ వెళ్ళవద్దు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సంతోషకర వాతావరణంలో దైవదర్శనం చేసుకుని జాగ్రత్తగా వెళ్ళాలి అని కోరారు.జాతర సరళి, వాహనాల రద్దీ, భక్తుల రాకపోకలు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ వెంట ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, డీఎస్పీ రవి, సీఐ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.

# బహుజన సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం పెద్దగట్టు జాతర

- పెద్దగట్టు జాతరపై ప్రభుత్వం దృష్టి సారించాలి
- బీసీల రాజ్యం రావాలని లింగమంతున్ని కోరుకున్నా
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజూల శ్రీనివాస్ గౌడ్



సూర్యాపేట,విశాలభారతి:

తెలంగాణ రాష్ట్రం సకల సంస్కృతికి సంప్రదాయాలకు నిలయమైతే ప్రత్యేకించి బహుజనులకు కొమురెల్లి మల్లన్న,కొండగట్టు అంజన్న, పెద్దగట్టు లింగన్న లను ప్రత్యేక ఇలవేల్పులుగా భావించి లక్షలాదిమంది బహుజన బిడ్డలు ప్రతి సాంస్కృతిక జీవన విధానం సాంప్రదాయాలు కాపాడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం లింగమంతుల జాతరకు బీసీ ప్రతినిధులతో విచ్చేసిన ఆయన లింగమంతుల స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వయంగా బేరి వాయిస్తూ సాంప్రదాయ నృత్యం చేస్తూ ఓ లింగా అంటూ భక్తులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భోజనాల ఇలవేల్పులను లక్షలాది మంది భక్తులు వచ్చి కుటుంబ సమేతంగా దర్శించుకుని వెళ్తున్నారంటే లింగమంతుల స్వామి పై అసంచలమైన విశ్వసాన్ని కలిగి ఉన్నారని దానికి ఇదే నిదర్శనం అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన జరిగేలా చూడాలని, తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం రావాలని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ బిడ్డలు విజయం సాధించాలని లింగమంతున్ని కోరినట్లు తెలిపారు. పెద్దగట్టు జాతరపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూడకుండా అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఈ సందర్భంగా జాజుల వ్యాఖ్యానించారు. ఆయన వెంట బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్, బీసీ నేతలు తన్నీరు రాంప్రభూ, ఉప్పల మధు యాదవ్, నిద్ర సంపత్ నాయుడు, వెంకటనారాయణ, బూడిద మల్లికార్జున యాదవ్, సింగం నగేష్, ఎడిగా శ్రీనివాస్ గౌఢ్, పానుగంటి విజయ్, నరసింహ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

బాల్కొండ,విశాలభారతి:

ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన ఎర్రబోయిన (ఇబ్రహీంపట్నం) ముత్తెమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని పంపించారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా చిందు యక్షగాన నాటకోత్సవాలు

**పాలకుర్తి, విశాలభారతి:** చిందు యక్షగాన నాటకోత్సవాలు మండల కేంద్రంలో కన్నుల పండుగగా సాగాయి. ఇండస్ బుక్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ ఆరూరి సుధాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పాలకుర్తి మండల కేంద్రం లోని సుధా టెక్నో స్కూల్ ఆవరణంలో యక్షగాన నాటక ఉత్సవాలు నిర్వహించారు. చిందు యక్షగానంలో పౌరాణిక కథలతో పాటు పలు సామాజిక అంశాలపై. ప్రముఖ చిందు కళాకారులు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, గడ్డం శ్రీనివాస్, గడ్డం సంజీవ, గడ్డం రఘుపతి, గడ్డం సోమరాజు బృందాలు ప్రదర్శనలిచ్చాయి. పౌరాణిక పాత్రల్లో కళాకారులు ఒదిగిపోయారు. అనంతరం పద్మశ్రీ గడ్డం సమ్మయ్య తో కలిసి డాక్టర్ సుధాకర్ కళాకారులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యక్ష గాన కళారూపాలను ప్రదర్శిస్తూ చిందు కళాకారులు నేటికీ ఈ కళకు జీవం పోస్తున్నారని తెలిపారు. యక్షగాన కళారూపాలు ఎంతోమందికి జీవనోపాధిని అందించడంతోపాటు ప్రజలకు విజ్ఞాన వినోదాలను అందిస్తున్నాయని తెలిపారు.




# విద్యార్థుల నృత్య ప్రదర్శన అదుర్స్

**తొర్రూరు, విశాలభారతి:**
సాంప్రదాయ నృత్య ప్రదర్శనల్లో తొర్రూరు కు చెందిన మువ్వా డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ చిన్నారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, పాండవ కృష్ణ నృత్యాలయ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతిలో తాండవ కృష్ణ 15 వసంతాల నాట్య ఉత్సవం పేరిట సాంస్కృతిక నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో తొర్రూరు మువ్వ డ్యాన్స్ అకాడమీ కి చెందిన విద్యార్థులు అద్భుత నృత్య ప్రదర్శన తో ఆకట్టుకున్నారు. కళాభిమానుల నడుమ ప్రదర్శించిన కూచిపూడి, సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకుంది. విద్యార్థుల నృత్య ప్రదర్శనను తిలకించిన నిర్వాహకులు విద్యార్థుల ప్రత్యేకంగా అభినందించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భుక్యా మురళి నాయక్ , రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణలు విద్యార్థులను సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు నేర్చుకోవడం అవసరమని, భారతీయ సంస్కృతిలో సాంప్రదాయ నృత్య ప్రదర్శనలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో దర్శకులు గట్టు నవీన్, మల్లిక్, నిర్మాత గణపతి రెడ్డి, కళాకారులు సాదుల మనోజ్, వెంకీ, జీవన్, కాదు ల వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులుగా రేవ. ప్రభుదాస్

**విశాలభారతి,భీమదేవరపల్లి :**
మండలంలోని ముల్కనూరు గ్రామంలో మంగళవారం "రివైవల్ క్రిస్టియన్ సెంటర్ " నందు భీమదేవరపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఎన్నికలు జరిగాయి. గౌరవ అధ్యక్షులుగా రెవ.టి. సుదర్శనం, అధ్యక్షులుగా రెవ. పి. ప్రభుదాస్ ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా పాస్టర్ పి. జిజో వర్గీస్, సెక్రటరీగా పాస్టర్ కే. సదానందం, ట్రెజరర్ గా కే. సృజన్ , పాస్టర్ బి. మోహన్ లాజరస్, పాస్టర్ కే. రత్నం బాబు, పాస్టర్ ఎం.సామ్యూల్, పాస్టర్ జి. బాబులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేస్తూ, మేము పరిశుద్ధాత్మ సహవాసంలో ఆయన శరీరంలో సభ్యులమని ప్రతిజ్ఞ చేస్తున్నాము. అన్ని ఆధ్యాత్మిక విషయాలలో అంతిమంగా మనల్ని పరిపాలించే ఏకైక రాజ్యాంగం పవిత్ర బైబిల్ అని మేము ధృవీకరిస్తున్నామని అన్నారు.

# ముల్కనూర్ సొసైటీని సందర్శించిన శ్రీలంక కో-ఆపరేటివ్ సొసైటీస్ సభ్యులు

- **సంఘ కార్యకలాపాలు వివరించిన అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి**

**విశాలభారతి,భీమదేవరపల్లి :**
"ఆర్థిక చేరికను సాధించడంలో సహకార సంస్థల పాత్ర" పై అంతర్జాతీయ కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీలంక దేశం నుండి శ్రీలంక కన్జ్యూమర్ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్ అండ్ వివిధ శ్రీలంక దేశ సహకార సంఘాల 22 మంది అధికారులు పాల్గొన్నారు. వారికి సంఘ అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి సంఘ కార్యకలాపాలను వారికి వివరించారు.



వ్యవసాయ బ్యాంకింగ్‌లో అంతర్జాతీయ సహకారం మరియు శిక్షణ కోసం కేంద్రం, హైదరాబాదులోని రాజేంద్రనగర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17, 21 వరకు జరుగుతున్న అధ్యయన సందర్శనలో భాగంగా ములుకనూరు సహకార సంఘాన్ని సందర్శించారు.

# ప్రతి మహిళకు చట్టాలపై అవగాహన ఉండాలి

**విశాలభారతి,భీమదేవరపల్లి :**




మండలంలోని ముల్కనూరు గ్రామంలో మార్గదర్శి మహిళా అభ్యుదయ సంస్థ సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, సఖి కేసు వర్కర్ భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు, అందించిన సేవలను వివరించారు. ప్రతి మహిళ చట్టాలపై అవగాహన ఉండాలని అన్నారు. మహిళలపై గృహహింస, లైంగిక వేధింపులు, పనిచేసే చోట వేధింపులు, అత్యాచారాలు జరిగినప్పుడు సఖి సెంటర్ పనిచేస్తుందని అన్నారు.





# టీచర్స్ ఎమ్మెల్సీగా కొమరయ్యను గెలిపించుకుంటాం

## మద్దతు ప్రకటించిన టీఎస్సీఎస్టీయూఎస్, టీటీయూ

**హైదరాబాద్,విశాలభారతి:**
కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు టీచర్ల సంఘాల మద్దతు పెరుగుతోంది. తాజాగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోతు కిషన్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిమల్ల చిట్టిబాబు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ టీచర్లకు క్యాడర్ సంఖ్యతో సంబంధం లేకుండా ప్రమోషన్లు ఇప్పించడం, ఎస్సీల రిజర్వేషన్లు జనాభా ఆధారంగా 18 శాతం పెంచేందుకు కృషి చేయడం, ఎస్సీ, ఎస్టీలకు అన్ని క్యాడర్లలో ఎస్సీలు 18 శాతం, ఎస్టీలు 10 శాతం ఉండేలా బ్యాక్ లాగ్ ప్రమోషన్లు ఇప్పించడం, ఎమ్మెల్సీ కోటా నిధులను ఎక్కువగా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి వెచ్చించడం, జీవో నం.342 ప్రకారం పీజీ, ఎం.ఫిల్, పీహెచ్ డీ లాంటి ఉన్నత చదువులకు అవకాశం కల్పిస్తానని మల్క కొమరయ్య ఇచ్చిన హామీ మేరకు ఆయనకు మద్దతు తెలియజేస్తున్నట్లు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పేర్కొన్నారు. కరీంనగర్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ - మెదక్ ఉమ్మడి జిల్లాల్లోని ఎస్సీ, ఎస్టీ టీచర్లందరూ మల్క కొమరయ్య విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని బానోత్ కిషన్ నాయక్, గిరిమల్ల చిట్టిబాబు కోరారు. అదే విధంగా మల్క కొమరయ్యకు తెలంగాణ టీచర్స్ యూనియన్(టీటీయూ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు టీటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మునగాల మణిపాల్ రెడ్డి, పోలంపెల్లి ఆదర్శన్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మల్క కొమరయ్య గెలుపు కోసం నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని టీటీయూ జిల్లా, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు, కార్యకర్తలంతా కలిసి కృషి చేయాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. టీఎస్సీఎస్టీయూఎస్, టీటీయూ తనకు మద్దతు ప్రకటించడంపై టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య హర్షం వ్యక్తం చేశారు. తనను గెలిపించి శాసనమండలికి పంపిస్తే టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీనిచ్చారు.



# మైసిగండి అమ్మవారికి కేటీఆర్ పూజలు

**ఆమనగల్లు,విశాలభారతి :**
కల్వకుర్తి నియోజకవర్గంలోని మైసిగండి అమ్మవారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం ఆమనగల్ లో నిర్వహిస్తున్న రైతు దీక్షకు వెళ్తోన్న సందర్భంలో పార్టీ నాయకులతో కలిసి మైసిగండి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు.వేద పండితులు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.



# అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

**విశాలభారతి,భీమదేవరపల్లి :**
భీమదేవరపల్లి మండల కేంద్రం సమ్మక్క క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా అక్రమంగా సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. ములకనూరు గ్రామానికి చెందిన కస్తూరి శివప్రసాద్ 10 క్వింటాల రేషన్ బియ్యాన్ని బొలెరో వాహనంలో తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కన్నుల పండుగగా జరిగిన చంద్రపట్నం

- **కోరిన కోరికలు తీర్చే శ్రీ లింగమంతుల స్వామి జాతరకి పోటెత్తిన భక్తులు.**

**సూర్యాపేట,విశాలభారతి:**
శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరలో భాగంగా మూడవరోజైన మంగళవారం చంద్రపట్నం కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది. పసుపు కుంకుమలతో అలంకరించి పంచవర్ణములతో వేసిన చంద్రపట్నం పై దక్షిణం దిక్కున లింగమంతుల స్వామి వారిని, ఉత్తరం దిక్కున మాణిక్యమ్మ దేవి ని కూర్చోబెట్టి కళ్యాణం జరిగే కార్యక్రమంలో భాగంగా యాదవ పూజర్లు శ్రీ లింగమంతుల స్వామి కళ్యాణం కథ ను, శ్రీ కృష్ణుడి చరిత్ర పై పాటలు పాడుకుంటూ ఎంతో వైభవంగా జరిగిన కార్యక్రమాన్ని భక్తులు ఎంతో ఆసక్తిగా తిలకించారు.



ఈ సందర్భంగా యాదవ పూజార్లతో కలిసి దేవాలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ మాట్లాడుతూ చంద్రుడు ఆకాశం లో నిండుగా ప్రకాశించే పౌర్ణమి రోజు అంటే శ్రీ లింగమంతుల స్వామి వారికి ఇష్టమైన రోజు కాబట్టి ప్రతి పౌర్ణమి కి భక్తులు ఇక్కడికి వచ్చి స్నానం చేసి తడిబట్టలతో దర్శనం చేసుకొని నిద్రిస్తే కోరిన కోరికలు తీరుస్తాడని భక్తుల నమ్మకం.చాలా సంవత్సరాలనుండి ప్రతి రెండేళ్లకి ఒక్కసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజు నుండి ఐదు రోజులు జరిగే జాతరకు తెలుగు రాష్ట్రాలే కాకుండా చుట్టుపక్కల ఐదారు రాష్ట్రాల నుండి కుల మతాలకి అతీతంగా వచ్చి స్వామి వారి దర్శించుకొంటారని అదే ఆనవాయితీ ప్రకారం కోరిన కోరికలు తీర్చే శ్రీ లింగమంతుల స్వామి వారి జాతర ఫిబ్రవరి 16 నుండి 20 వరకు ఐదు రోజులు పాటు అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే స్వామి వారిని దాదాపు లక్షలాది మంది దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం గుట్ట చుట్టూ పరిసర ప్రాంతాలలో నిరంతరం పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారని,త్రాగు నీటి వసతి , భక్తుల కొరకు చలవ పందిర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.పోలీస్ శాఖ వారు వాహనాలను దారి మళ్ళించి ట్రాఫిక్ ని నియంత్రిస్తున్నారని, లక్షలాది మంది భక్తులు వచ్చిన అందరికి స్వామి వారి దర్శనం జరిగేలా క్యూ లైన్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఆర్ టి సి జాతర కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను భక్తులు అధికంగావినియోగించుకొంటున్నారని,భక్తులకి ఎలాంటి అసౌకర్యం కల్గించకుండా జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మెంతేబోయిన, తండు వంశీయులు, భైరాని తేరాచీరల యాదవ పూజార్లు, దేవాలయపాలకవర్గం,తదితరులు, పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
19.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## విజయవంతంగా వైద్య శిబిరం




ఆమనగల్లు, విశాలభారతి : తలకొండపల్లి మండల పరిధిలోని అర్లకుంటతండాలో ఆగస్త్య ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు నిర్వహించారు. గ్రామస్తులకు డాక్టర్ జర్పుల మంజుల జాంప్ల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి జంప్ల ధన్యవాదాలు తెలిపారు. గిరిజన తాండల్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, శ్రీకాంత్, ఉదయ్, సురేష్ తదితరులు ఉన్నారు.



సీసీటీవీ కెమెరాలు ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ.

## ప్రతి ఒక్కరు సమాజసేవ లో భాగస్వాములవ్వాలి

- ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,విశాలభారతి: ప్రతి ఒక్కరు సమాజసేవ లో భాగస్వాముల వ్వాలనిపీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరికేపూడి గాంధీ పిలుపునిచ్చారు. మంగళవారం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియనగర్ కాలనీ ఫేజ్ 12 అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు స్థానిక యువ నాయకుడు నిమ్మల ధాత్రి నాథ్ గౌడ్ 33 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.తన సొంత నిధులు వెచ్చించి కాలనీ అసోసియేషన్ సభ్యులు అభ్యర్థనకు స్పందించి వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినందుకు ముందుకు వచ్చిన యువ నాయకుడు ధాత్రినాథ్ గౌడ్ ను అభినందించారు.సామాజిక సేవలు తన వంతు బాధ్యతగా నేటి యువత ముందుకు రావడం సంతోషకరమన్నారు.ప్రతి ఒక్కరూ ఇలాగే తమ వంతు సహాయంగా సమాజానికి ఎంతో కొంత సేవలందించి తోడ్పడాలని తెలిపారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల పనితో సమానమని పేర్కొన్నారు. డబ్బులు ఎవరైనా సంపాదిస్తారు కానీ వాటిని ప్రజల ఉపయోగాల కోసం ఖర్చు పెట్టే మంచి మనసున్న వ్యక్తి ధాత్రి గౌడ్ అని అన్నారు. కాలని అభివృద్ధి కోసం సొంత డబ్బులు ఖర్చు పెట్టడం ఎంతో అభినందనీయమని ఇంతకుముందు కూడా తన సొంత డబ్బులతో కాలనీలలో నీటి ఇబ్బంది కలగకుండా ఎన్నో బోర్లు వేశారని, ప్రజల సౌకర్యార్థం కమిటీ హాల్ నిర్మించారని వివరించారు. చిన్న వయసులోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ధాత్రి గౌడ్ ను అందరు ఆదర్శంగా తీసుకుని కాలనీలలో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు.ఇలాగే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి భవిష్యత్తులో ఉన్నత స్థితికి రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ ఎస్సై, జనప్రియనగర్ ఫేస్ 1 కాలనీ అధ్యక్షుడు జయసూర్య,మల్లికార్జున్, సుధాకర్ దాస్, ఫేస్ 2 కాలనీ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, జనరల్ సెక్రటరీ,తదితరులు పాల్గొన్నారు.





## లింగమంతుల స్వామిని దర్శించుకున్న నీలం మధు

- స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సల్లగుండాలి
- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్

పటాన్ చెరు,విశాలభారతి: ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యాపేట నియోజకవర్గం దురాజ్ పల్లిలో జరిగే తెలంగాణ రెండవ పెద్ద జాతరైన పెద్దగట్టు (గొల్లగట్టు) లింగమంతుల స్వామిని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నీలంకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ తెలంగాణలో నిర్వహించే జాతరలు మన సంస్కృతి సాంప్రదాయాలకు వారధి అన్నారు. జాతరలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం అలవడంతో పాటు ప్రజల మధ్య ఐక్యమత్యం వెల్లివిరుస్తుందన్నారు. తెలంగాణలోని రెండవ అతిపెద్ద జాతరైన పెద్దగట్టు(గొల్ల గట్టు) లింగమంతుల స్వామి యాదవుల ఆరాధ్య దైవం అన్నారు. డిల్లెం బల్లెం శబ్దాలతో ఓ లింగ నామస్మరణతో తమ వారంతా బాగుండాలంటూ మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. రెండేళ్లకు ఒకసారి ఐదు రోజులపాటు జరిగే ఈ జాతర ఉత్సవాలను ప్రజలంతా ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ స్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు Dr రామ్మూర్తి యాదవ్, మెప రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్,తుంగతుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, మెప జిల్లా అధ్యక్షులు కోల కరుణాకర్, అశోక్, లింగన్న, ప్రసాద్, నరేష్, మహేష్, మనోహర్, వినయ్, కోటి, వికాస్, ఉత్సవ నిర్వాహకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## రూప్లి బాయికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

- నందివనపర్తి మాజీ సర్పంచ్ రాజునాయక్ అమ్మ రూప్లి బాయి ప్రథమ వర్ధంతి
- హాజరైన ప్రముఖులు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి: యాచారం మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు , నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్. వర్త్యావత్ రాజు నాయక్ తల్లి రూప్లి బాయి ప్రథమ వర్ధంతి మంగళవారం స్వస్థలం బొల్లిగుట్ట తండాలో జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు , ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) హాజరయ్యారు. అనంతరం రూప్లీ బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి పచ్య భాష, ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ కృపేష్, జెర్కొని రాజు ,మడుపు శివ సాయి , అంగోత్ ప్రవీణ్ , సర్దార్ గణేష్,తదితరులు పాల్గొన్నారు.




## భాగ్యరెడ్డివర్మ సేవలు మరువలేనివి

- కర్క పెంటయ్య

కూకట్ పల్లి,విశాలభారతి: ప్రముఖ సంఘసంస్కర్త మాదరిభాగ్యరెడ్డి వర్మ 86వ వర్ధంతిని గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఏఐఏవైయస్) అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దళిత నాయకులు కర్క పెంటయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్క పెంటయ్య మాట్లాడుతూ అణిచివేతకు అన్యాయానికి, సామాజిక అసమానతలకు, వివక్షతకు వ్యతిరేకంగా అందరికీ విద్య అందించడానికి అలుపెరుగని కృషి చేసిన సామాజిక విప్లవకారుడు భాగ్య రెడ్డి వర్మ అని కొనియాడారు. హైదరాబాద్ చదర్ఘాట్ ప్రాంతం లో 26 బాలికల పాఠశాలలు ఏర్పాటు చేసి పేద బడుగు బలహీనవర్గాలకు విద్య నందించిన మహామనిషి అని అన్నారు.యువకుల కోసం జగన్ మిత్రమండలి స్థాపించి దళితుల సమస్యల పై పోరాటం చేసారు. దేశంలో దళితుల సమస్యలపై మాట్లాడడానికి రౌండటేబుల్ సమావేశంలో తనకు పాల్గొనే అవకాశం ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును ప్రతిపదించిన గొప్ప నాయకుడు అని ఈ సందర్భంగా తెలిపారు.భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ అంబేద్కర్ గా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత నాయకులు కర్క పెంటయ్య, అంబేద్కర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క డాకయ్య,కాంగ్రెస్ నాయకులు కర్క నర్సయ్య,గురజాల రాజు,పెరుమాండ్ల గోపాల్,బి ఆర్ యస్ నాయకులు కర్కనిఖిల్, బీజేపీ నాయకులు ఇ.సాయి,జగన్,బొమ్మర్ది దశరథ్,కర్క మహేష్, పాషా,తదితరులు పాల్గొన్నారు.



## భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను ప్రారంభం

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి: హయత్ నగర్ డివిజన్లోని సత్య నగర్ కాలనీలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కాలనీవాసులకు ఎలాంటి భూగర్భ డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా పైప్ లైన్ నిర్మాణం చైయాలని, అదేవిధంగా గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా హయత్ నగర్ డివిజన్ అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో హయత్ నగర్ డివిజన్ మరింత



అభివృద్ధి పరిచేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం జలమండలి మేనేజర్ రాజు, సూపెర్వైసోర్ బాలు , కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన అనిల్

నేరేడుచర్ల, విశాలభారతి: కల్లూరు గ్రామానికి చెందిన సంకబుద్ధి అనిల్ యాదవ్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల ఆదిలాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సూర్యాపేట జిల్లా ప్రథమ స్థానం సాధించడంలో అనిల్ యాదవ్ ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయి పోటీల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 25 మంది కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేసి, వారికి ప్రాక్టీస్ మ్యాచ్ లు నిర్వహించగా, అనిల్ కుమార్ తన ఆల్ రౌండర్ ప్రదర్శనతో తెలంగాణ పురుషుల సీనియర్ కబడ్డీ జట్టుకు ఎంపిక అయ్యాడు. ఈనెల 20 నుండి 23 వరకు ఒడిస్సా రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. అనిల్ యాదవ్ నిరుపేద కుటుంబానికి చెందిన సంకబుద్ధి గోపి పద్మల కుమారుడు గోపి ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తున్నాడు.




నిత్యం తల్లిదండ్రులు మెతుకుకై చేసిన పోరు అతడిని జాతీయ స్థాయిలో రాణించడానికి అవకాశం ఏర్పడింది. కబడ్డీ కూత అంటే కల్లూరు అనే గుర్తింపు ను సంకబుద్ధి అనిల్ యాదవ్ జాతీయ స్థాయిలో నిలిపాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తోటి క్రీడాకారులు అనిల్ యాదవ్ ఎంపిక పట్ల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.




## సీనియర్ సిటిజన్స్ ఫోరంకీ త్వరలో భవన నిర్మాణం

- ఆసరా కమిటీ ఆత్మీయ సమ్మేళనం
- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి: హయత్ నగర్ డివిజన్ సర్కిల్3 ఆసరా కమిటీ సభ్యులు వినాయక్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొందరి సభ్యులుతో మొదలుపెట్టిన సీనియర్ సిటిజన్స్ ఫోరం అందరీ సహకారంతో ఇంత పెద్దవత్తున ఈ చుట్టుపక్కల ప్రాంతంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మీ అపారమైన అనుభవం నేటి యువతరంతో పోటి పడుతూ మేము సైతం సమాజానికి సేవ చేయాలనే పట్టుదల ప్రశంసనీయం అని అన్నారు.అదేవిధంగా ఆసరా కమిటీ సభ్యులు తెలిపినట్టుగా హయత్ నగర్ సర్కిల్ ఆసరా కమిటీ భవన నిర్మాణం కొరకు కూడా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని, ఎంపీ మరియు MLA సహకారంతో భవన నిర్మాణం కోసం నిధులు కూడా మంజూరైన అని సరైన స్థలం లేకపోవడంతో నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదని, కావున స్థలం దొరికిన వెంటనే భవన నిర్మాణ పనులు కూడా ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ గ్రామ పెద్దలు కళ్లెం శంకర్ రెడ్డి ,కళ్లెం చెన్నా రెడ్డి ,మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ,కళ్లెం రవీందర్ రెడ్డి , ఆసరా కమిటీ ఉపాధ్యక్షులు పాట్టి యాది రెడ్డి , హయత్ నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొద్ద బిక్షపతి , మరియు ఆసరా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను పరిశీలన

- తాజా మాజీ కౌన్సిలర్ బొర్ర అనురాధ సురేశ్

పెద్ద అంబర్ పేట్, విశాలభారతి: పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ ఐదవ వార్డు భువనేశ్వర్ నగర్ లో జరుగుతున్నటువంటి సిసి రోడ్డుకు పనులను పరిశీలించడం జరిగిందని తాజా మాజీ కార్పొరేటర్ బుర్ర అనురాధ సురేష్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనేశ్వర్ నగర్ లో నాలుగు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో కాలనీలో పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సోమగోని రమేష్, వైస్ ప్రెసిడెంట్ కెమిడీ శ్రీనివాస్, నరసింహ, నరేష్,యాదాద్రి తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
19.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com

8

GENERAL NEWS

## ప్రసన్నఆంజనేయ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కూన ప్రత్యేక పూజలు.



**ఎల్బీనగర్ ,విశాలభారతి :**
ఎల్బీనగర్లో ప్రాముఖ్యత గల శ్రీ ప్రసాద్ ఆంజనేయ టెంపుల్ ఆలయాన్ని మంగళవారం నాడు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దర్శించుకున్నాడు.ఈ సందర్భంగా ఆయనను ఆలయం చైర్మన్ గుంటి లక్ష్మణ్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్, ఈవో ప్రేమ్ కుమార్, శ్రీకాంత్ గౌడ్,గుంటి జగన్ ఆలయ సిబ్బంది సన్మానించారు.




# భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించినజిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**ఎల్బీనగర్,విశాలభారతి:**
మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని శివ రెడ్డి నగర్ కాలనీలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి ఇచ్చిన మాట ప్రకారంగా వ్యయం 8.50 లక్షలతో కూడిన నూతన భూగర్భ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ లెవెల్స్ సమకూర్చి భవిష్యత్తులో ఎలాంటి సమస్య రాకుండా ఉండేవిధంగా నిర్మించాలని గుత్తేదారుకు తెలియజేశారు.ఇంకా కాలనీలో మిగిలి ఉన్న సమస్యలను సి.సి రోడ్డు, స్ట్రీట్ లైట్స్ మరయు విద్యుత్ స్తంభాలను తొందర్లోనే సాంక్షన్ చేయించి దశలవారీగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాలు

- **పాల్గొన్న కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు,విశాలభారతి:**
అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో తెలంగాణ బంజారా కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ గారి 286వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ మహరాజ్ జీవితం మానవతా విలువలకు ప్రతీక అని చెప్పారు. గిరిజనులకు ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్, ఆయన బోధనలు అనుసరణీయన్నారు.



# అద్దె చెల్లించని షటర్లను సీజ్

- **ఎల్బీనగర్ శ్రీ ప్రసంజనేయ టెంపుల్ ప్రాంగణంలో షటర్లను సీజ్ చేసినదేవాదాయ శాఖ అధికారులు,చైర్మన్.**

**ఎల్బీనగర్, విశాలభారతి :**
ఎల్బీనగర్లో శ్రీ ప్రసంజనయ ఆలయం ప్రాంగణంలో గల గతంలో కేటాయించిన మడిగల్లో గత పది సంవత్సరాలుగా ఎండోమెంట్ శాఖకు కట్టాల్సిన నామినల్ రుసుము కూడా అద్దె చెల్లించకపోవడంతో తెలంగాణ దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ తమ్మినేని , టెంపుల్ చైర్మన్ గుంటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆ మడిగల శెట్టర్లను సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే ప్రసంజనయ్య ఆలయం చుట్టూ ప్రక్కల ఉన్న దేవాదాయ శాఖ సంబంధించిన కమర్షియల్ షట్టర్ లను గతంలో లబ్ధిదారులకు కేటాయించారు. వీరు కేవలం నామ మాత్రం రుసుముతో వ్యాపారాలు నిర్వహించుకోవచ్చు అని మానవత దృక్పథంతో ఎండోమెంట్ శాఖ కేటాయించడం జరిగింది. కానీ వారు కేటాయించిన విధంగా కాకుండా గత పది పదిహేను సంవత్సరాలుగా కూడా అద్దె చెల్లించకపోవడంతో మంగళవారం నాడు స్పెషల్ డ్రైవ్ దేవాదాయ శాఖ వివిధ దేవాదాయ అధికారుల సమక్షంలో అద్దె చెల్లించని షట్టర్లను అధికారికంగా సీజ్ చేయడం జరిగిందని రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ తమ్మినేని ఆలయ ఈవో ప్రేమ్ కుమార్, శ్రీ ప్రశాంజనేయ టెంపుల్ ట్రస్ట్ చైర్మన్ గుంటి లక్ష్మణ్ తెలిపారు.

**అద్దె చెల్లించకపోక పైగా దాదాగిరి...**

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అద్దె చెల్లించని షెటర్లను అధికారులు సీజ్ చేసే తరుణంలో సుమారు గత 15 సంవత్సరాలుగా అద్దె చెల్లించకపోగా సుమారు రెండు నుంచి మూడు లక్షల రూపాయలు అద్దె పెండింగ్లో ఉన్న విషయం తెలిసి ఉన్న షటర్ యాజమాన్యం గ్యాంగ్ తీసుకొని వచ్చి సీజ్ చేస్తున్న తరుణంలో అధికారులపై దురుసుగా ప్రవర్తించడంతో స్థానిక పోలీసుల దృష్టికి ఈవో తీసుకెళ్లడంతో వారిని ఎల్బీనగర్ పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

**ఆలయ అభివృద్ధి నా లక్ష్యం**
**- చైర్మన్ గుంటి లక్షణ్.**

శ్రీ ప్రసంజంజనేయ టెంపుల్ ను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని చైర్మన్ గుండె లక్ష్మణ్ అన్నారు. తరతరాలుగా చరిత్ర గల ఈ దేవాలయం మా నాన్న స్వర్గీయ గుంటి జంగయ్య ఎంతో శ్రమించి ప్రజలకు మంచి జరగాలని దైవభక్తి ఆధ్యాత్మికం ఏర్పాటు ఉండాలని ఎంతో కృషిచేసి దేవాలయం ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే గుడిసెల్లో కూడా కొందరికి అప్పట్లో కేటాయించడం జరిగింది. కానీ కొందరు షట్టర్ అద్దెలు చెల్లించకపోవడంతో షట్టర్లను అధికారులు సీజ్ చేశారు అని అన్నారు. టెంపుల్ అభివృద్ధి చేయడం కోసమే ఈ కట్టాల్సిన మాత్రపు అద్దెను కట్టించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి

**తొర్రూర, విశాలభారతి:**
విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు తెలిపారు.ఈనెల 3 నుంచి 9 వరకు ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్ లో ఎస్ ఎన్ కళాశాలలో జరిగిన జాతీయ సమగ్రత శిబిరం2025 లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కడారి శ్రీకాంత్ హాజరయ్యాడు. దేశ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను గౌరవించడంతో పాటు విద్యార్థుల్లో జాతీయ సమైక్యత, పరస్పర సహకారం, మత సామరస్య భావం, క్రమశిక్షణ, సమగ్రత తదితర అంశాలపై శిబిరంలో అవగాహన కల్పించారు. సందర్భంగా విద్యార్థి శ్రీకాంత్ ను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. జాతీయ ఐక్యత, సాహసం, యువ నాయకత్వం వ్యక్తిత్వ వికాసాన్నిపెంపొందించుకునేందుకు జాతీయ సమగ్రత శిబిరాలు దోహదం చేస్తాయని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుజాత, సునీల్,శాంతి కుమార్,వాల్యా లూనావత్, నగేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యర్థ జలాల ట్యాంకర్ పట్టుకున్న పీసీబీ అధికారులు

- **జలాల షాంపిల్స్ సేకరించిన సిబ్బంది**
- **నీటిలో హానికర అవశేషాలుంటే చర్యలు**
- **పీసీబీ ఈఈ గీతా**

**పటాన్ చెరు,విశాలభారతి:**
నక్కవాగులోకి నేరుగా సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ జలాలను వదులుతున్న ట్యాంకర్ ను పీసీబీ శాఖ సిబ్బంది పట్టుకుని ఆ వాహనం నుంచి జలాల షాంపిల్స్ సేకరించారు. మంగళవారం పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధిలోని జాతీయ రహదారిపై నక్కవాగు బ్రిడ్జి పైనుంచి సెప్టింక్ ట్యాంక్ వ్యర్థజలాలను పైపు ద్వారా వదులుతున్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన పీసీబీ శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ ట్యాంకర్ నుంచి నీటిని వదలకుండా అడ్డుకున్నారు. ఈ వ్యర్థాలు ఎక్కడినుంచి తెచ్చారని డ్రైవర్, క్లీనర్ ను ప్రశ్నించారు. వ్యర్థాలను ఎక్కడి నుంచి తెచ్చారని ప్రశ్నించారు. సంబంధిత వాహన డ్రైవర్ ముత్తంగిలోని ఉడిపి హోటల్ వ్యర్థాలు అని తెలిపాడు. వాహనం నుంచి షాంపిల్స్ సేకరించారు. పీసీబీ ఈఈ గీతా సంగారెడ్డి నుంచి వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఉడిపి హోటల్ నిర్వాహకులను జలవనరుల్లో వ్యర్థాలు పారవేయరాదని హెచ్చరించారు. షాంపిల్స్ ఫలితాలు వచ్చాక ఆ నీటిలో హానికర అవశేషాలుంటే చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. కాలుష్యం నుంచి జలవనరులను కాపాడేందుకు పీసీబీ శాఖ ప్రత్యేక బృందాలు నిరంతరం తిరుగుతున్నాయని పీసీబీ ఈఈ చెప్పారు.






# సాధారణ ఎన్నికల కంటే ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రత్యేకం

- **ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు, అభ్యర్థులు ఉన్నత విద్యావంతులు**
- **అభ్యర్థులు ఎన్నికల నిబంధనలపై అవగాహన కలిగి ఉంటారు**
- **ఎన్నికల సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి**
- **ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**
- **మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కామారెడ్డి టీచర్స్ ఎన్నికల అబ్జర్వర్ బి.మహేష్ దత్ ఏక్కా**

**పటాన్ చెరు(సంగారెడ్డి), విశాలభారతి:**
సాధారణ ఎన్నికలకు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎన్నికలకు ఎంతో తేడా ఉంటుందని నిజామాబాద్, అదిలాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల టీచర్స్ ఎన్నికల అబ్జర్వర్ మహేష్ దత్ ఏక్కా అన్నారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, ఏఆర్ఓ అధికారులతో ఎన్నికల విధులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు తారా డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని , అంబేద్కర్ స్టేడియంలోని డిఆర్సి సెంటర్ ను జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరుతో కలిసి పరిశీలించారు. సమీక్ష సమావేశం సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సాధారణ ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రత్యేకత ఉంటుందన్నారు ప్రతిసారి జరుగుతున్న ఎన్నికల్లో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని అన్నారు. ఎస్పిటి, ఎస్ఎస్టి, ఎస్ఓటి, ఎన్సిసి టీంల ఏర్పాటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి, సర్వే లైన్స్ టీమ్ ఏర్పాటు పనితీరు వివరాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు హాజరు కాని ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు అందజేసి సస్పెండ్ చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎన్నికలకు సంబంధించి మొదటి, రెండవ రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని , మూడవ రాండమైజేషన్ కూడా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు అభ్యర్థులు ఉన్నత విద్యావంతులని ఎన్నికల విధులను సాధారణ ఎన్నికల్లో కాకుండా ఇప్పుడు లేదు జాగ్రత్త వ్యవహరించాలని ఎన్నికల నిర్వహణను చాలెంజింగ్ గా తీసుకొని పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, అదనపు ఎస్పీ సంజీవ్ రావు, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లాలోని నోడల్ అధికారులు, ఆర్ఓలు, తహసీల్దార్ లు, ఎన్నికల విభాగ అధికారులు, సంబంబధిత అధికారులు పాల్గొన్నారు.





# క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ

- **వాలీబాల్ క్రీడాకారులకు జెర్సీలు అందజేసిన పెరుమాండ్ల రమేష్**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**
వాలీబాల్ క్రీడాకారులకు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పెరుమాండ్ల రమేష్ టీ షర్టులు పంపిణీ చేశారు. యాచారం మండలంలోని ధర్మన్నగూడలో గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలకు నాలుగు జట్లు పాల్గొనగా 24 మంది క్రీడాకారులకు తన సొంత నిధులు వెచ్చించి టీ షర్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేసి, చక్కటి దేహదారుఢ్యతను పెంచుతాయన్నారు. యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. యువకులు క్రీడలతో పాటు చదువులపై దృష్టి సారించి ఉన్నతంగా ఆర్థికంగా ఎదగాలన్నారు. రోజువారి నిత్య జీవితంలో క్రీడలను ఒక మంచి అలవాటుగా మార్చుకొని సమాజంలో అందరితో కలిసి మెలిసి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్. శివ, శ్రీకాంత్, గోపాల కృష్ణ, సుందర్, నరేందర్, శ్రీశైలం, క్రిష్ణ కాంత్, బి. శివ, ఎమ్. మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



మలయాళ ప్రేమమ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన కేరళ కుట్టి అనుపమ పరమేశ్వరన్ ఇవాళ తన 29వ పుట్టినరోజును జరుపుకుంటుంది. అ..ఆ సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అనుపమ, తక్కువ కాలంలోనే మంచి నటిగా, పక్కింటి అమ్మాయిగా గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్ గా టిల్లూ స్క్వేర్ సినిమాలో లిల్లీ జోసెఫ్ గా నటించి అందరినీ ఆకట్టుకుంది అనుపమ. టిల్లూ స్క్వేర్ లో రెండు విభిన్న షేడ్స్ లో నటించి అనుపమ తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. సినిమా మొదట్లో లిల్లీ జోసెఫ్ పాత్ర పెద్దగా ఆకట్టుకోనప్పటికీ, ఆ తర్వాత లిల్లీ జోసెఫ్ ఐఎస్ఎఫ్ గూఢచారి అని రివీల్ అయ్యాక మాత్రం ఓ రేంజ్ లో క్లిక్ అయింది. ఓ వైపు ప్రేయసిగా, మరోవైపు సీక్రెట్ ఏజెంట్ గా అనుపమ ఆ పాత్రను పండించిన తీరు విమర్శకుల ప్రశంసల్ని కూడా అందుకుంది. ఇదిలా ఉంటే అనుపమ ప్రస్తుతం డ్రాగన్ అనే తమిళ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమాలో కూడా అనుపమ చాలా భిన్నమైన పాత్రలో కనిపించనుంది. రాఘవన్ మాజీ ప్రేయసి కీర్తి పాత్రలో అనుపమ డ్రాగన్ సినిమాలో నటించింది. ఇప్పటికే రిలీజైన డ్రాగన్ ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ట్రైలర్ లో అనుపమ చాలా సింపుల్ గా కనిపించింది. కథ మొత్తంలో తన ప్రియుడికి సపోర్ట్ చేసే పాత్రలో అనుపమ డ్రాగన్ సినిమాలో కనిపించనుంది. టిల్లూ స్క్వేర్ లోని లిల్లీ పాత్రకు, డ్రాగన్ లోని కీర్తి పాత్రకు ఏ మాత్రం పొంతన కనిపించదు. ఇంకా చెప్పాలంటే ఆ రెండు పాత్రలు చేసింది ఒకరేనా అనే అనుమానం కలిగించేలా అనుపమ ఆ పాత్రల్లో ఒదిగిపోయింది.ఫిబ్రవరి 21న డ్రాగన్ ప్రేక్షకుల ముందుకు రానుంది. కాలేజ్ స్టూడెంట్ అయిన రాఘవ బ్రేకప్ తర్వాత అనుకోని విధంగా మోసపోతాడు. రాఘవ మోసానికి గురవుతున్నప్పుడు కీర్తి పాత్ర అతని జీవితంలో ఎలాంటి పాత్ర పోషిస్తుందనే దానిపై డ్రాగన్ కథ నడవనుంది. డ్రాగన్ సినిమాతో అనుపమ ఎలాంటి హిట్ అందుకుంటుందో చూడాలి మరి.

## వావ్ అనిపిస్తున్న అనుపమ

## దిల్‌రుబా రొమాంటిక్ ఫ్లేవర్



టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం ఇటీవల మళ్ళీ డిఫరెంట్ సినిమాలతో ఫామ్ లోకి వచ్చాడు. 'క' సినిమాతో బాక్సాఫీస్ వద్ద మొదటిసారి 25 కోట్ల మార్క్ ను టచ్ చేయడం విశేషం. ఇక ఆ సినిమా అనంతరం మళ్ళీ డిఫరెంట్ కాన్సెప్ట్ లతో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు రెడీ అవుతున్నాడు. ఇప్పుడు తన కొత్త చిత్రం దిల్‌రుబా కోసం సిద్ధమవుతున్నాడు. ఈ సినిమా మాస్, యూత్ ఆడియెన్స్‌ను ఆకర్షించేలా రొమాంటిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతుందని టీజర్ ద్వారా స్పష్టమైంది. మార్చి 14న విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా, ఇప్పటికే తొలి సింగిల్ 'అగ్గిపుల్లే' పాటతో హైప్‌ను పెంచేసింది. ఇప్పుడు రెండో పాట 'హే జింగిలి'ని రిలీజ్ చేయడం అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచింది. ఈ లేటెస్ట్ మెలోడీకి సామ్ సి ఎస్ అందించిన ట్యూన్ ఎంతో ఆకట్టుకుంటోంది. ప్రేమలో ఉన్నవారి అనుభూతులను అందంగా చెప్పేలా భాస్కర భట్ల రాసిన సాహిత్యం హార్ట్‌టచింగ్‌గా ఉంది. 'నచ్చావులే మచ్చలేని జాబిలమ్మ, నీవల్లనే ఎత్తాను చూడు కొత్త జన్మ...' అనే లైన్స్ కూడా వినసొంపుగా ఉన్నాయి. ఈ పాటలో కిరణ్ అబ్బవరం, రుక్సార్ ధిల్లాన్ మధ్య రొమాంటిక్ కెమిస్ట్రీ హైలైట్ అవుతోంది. మ్యూజిక్‌తో పాటుగా విజువల్స్ కూడా క్లాసీగా ఉండటంతో, ఈ పాట ప్రేక్షకులను మైమరపింపజేస్తోంది. కిరణ్ అబ్బవరం తన లుక్‌లో స్టైలిష్ మార్పు తీసుకురావడంతో పాటు, ఈ సినిమాలో మరింత మ్యాచుర్డ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వబోతున్నట్లు కనిపిస్తోంది. ఈ పాటలో ఆయన చేసిన సింపుల్ డాన్స్ మూమెంట్స్ ఆకట్టుకుంటున్నాయి.రుక్సార్ ధిల్లాన్ గ్లామర్, నాజూకుతనం, స్క్రీన్ ప్రెజెన్స్ సినిమా స్థాయిని పెంచేలా ఉంది. దర్శకుడు విశ్వ కరుణ్ ఈ సినిమాను అద్భుతమైన విజువల్స్‌తో రిచ్‌గా మలచినట్లు సాంగ్స్ చూస్తుంటే అర్థమవుతోంది. సినిమాటోగ్రఫీ డేనియల్ విశ్వాస్ హ్యాండిల్ చేయగా, ఎడిటింగ్ బాధ్యతలను ప్రవీణ్ కె ఎల్ నిర్వర్తిస్తున్నారు. నిర్మాణ పరంగా శివం సెల్యులాయిడ్స్, యూడ్లీ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తుండటంతో, ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉంటాయని అర్థమవుతోంది.



ముంబై బ్యూటీ పూజా హెగ్డే ఇటీవల చెన్నై సర్కిల్స్ లోనే ఎక్కువగా కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో ఈ బ్యూటీ నిరంతరం తన అభిమానులను అలరించేందుకు వరుస ఫోటోషూట్లతో ప్రత్యేక గేమ్ ని ప్లాన్ చేసింది. ఇటీవలే స్టైలిష్ బ్లేజర్ లో స్పెషల్ లుక్ లో కనిపించిన పూజా, ఇంతలోనే ఇప్పుడు ప్రఖ్యాత హెచ్.టి టైమ్ కవర్ షూట్ లో పాల్గొంది. ఈ కవర్ ఫోటోషూట్ కోసం పూజా మరింత బోల్డ్ గా మారింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ కి సంబంధించిన ఫోటోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. పూజా రకరకాల డిజైనర్ లుక్స్ లో కనిపించగా, వీటిలో పట్టీలతో రూపొందించిన ఒక ప్రత్యేకమై డిజైనర్ డ్రెస్ తనలోని హాట్ కంటెంట్ ని మరింత హైలైట్ చేసింది. ఓవరాల్ గా ఈ ఫోటోషూట్ లో ఇది యూనిక్ లుక్ అనడంలో సందేహం లేదు.కెరీర్ మ్యాటర్ కి వస్తే.. పూజా హెగ్డే కు బాలీవుడ్ ఆశించిన విధంగా కలిసి రాలేదు. అక్కడ మంచి ఫలితాలు రాలేదు. అదే సమయంలో కోలీవుడ్ టాలీవుడ్ తనను ఆదుకున్నాయి. అయితే ఇటీవల భారీ పారితోషికం, ఇతర డిమాండ్ల కారణంగా పూజా తెలుగు చిత్రసీమలో ఉనికిని కోల్పోయింది. వరుసగా అగ్ర హీరోల సినిమాల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఇలాంటి కారణాలతో, ప్రస్తుతం పూజా తమిళ సినిమాపై దృష్టి సారించింది. విజయ్ జన నాయగన్, సూర్య రెట్రో చిత్రాలకు కమిటైన పూజా, తదుపరి రజనీకాంత్ కూలీలో ఒక ప్రత్యేక పాటలో కనిపించనుందని కథనాలొస్తున్నాయి. పూజా ఇప్పటికే ప్రత్యేక గీతం షూటింగ్ పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఈ పాటలో రజనీకాంత్, నాగార్జున, ఉపేంద్ర కూడా మెరుపులా మెరుస్తారని తెలుస్తోంది. జైలర్ చిత్రంలో తమన్నా భాటియా ఒక ప్రత్యేక పాటలో అదరగొట్టింది కాబట్టి, ఈ పాట కోసం పూజా హెగ్డేను ఎంపిక చేయాలని నిర్మాతలు భావించినట్టు తమిళ మీడియాలో కథనాలొస్తున్నాయి.

## స్పెషల్ లుక్‌లో పూజా

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.